ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

SUNDAY 24 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 149 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 24 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 149 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నా

సిఎం రేవంత్‌ను మాత్రం కలిశా
నోటీసులపై గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



# స్పీకర్ నోటీసులపై సర్వత్రా ఉత్కంఠ




### ఏం జరుగుతుందో అని రాజకీయంగా చర్చ
### ఉప ఎన్నికలపై ఆశ పెట్టుకున్న బిఆర్ఎస్

**హైదరాబాద్,ఆగస్ట్ 23:**
సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి బీఆర్ఎస్ ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని స్పీకర్ నిర్ణయించుకున్న క్రమంలో ఏం జరగబోతుందన్న చర్చ సాగుతోంది. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని అంతా ఉత్కంఠగా చూస్తున్నారు. ముఖ్యంగా విపక్ష బిఆర్ఎస్ ఈ విషయంలో ఆసక్తిగా ఉంది. ఎలాంటి నిర్ణయం రాబోతందున్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఉప ఎన్నికలు రావఆలని కూడా బిఆర్ఎస్ కోరుకుంటోంది. సుప్రీం తీర్పు ఆధారంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. అయితే మిగిలిన మరో ఐదుగురికి కూడా త్వరలో నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫిరాయింపుల కేసు విచారణకు సంబంధించి నిర్దేశిత సమయాన్ని ఆ నోటీ-సుల్లో పేర్కొనలేదని సమాచారం. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు నిర్దేశిరచిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ ప్రసాద్‌కుమార్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..?



## హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

దేశంలో ఎక్కడా ఇలాంటి సంస్థ లేదు
నాలాలను రక్షించంతో పాటు...ఆక్రమణలు తొలగిస్తున్నాం
హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్,ఆగస్ట్23:**
హైదరాబాద్‌లో వరదలు, మురుగునీటి సమస్యలు, చెరువుల కబ్జాలు, పర్యావరణ సమస్యలు వంటి క్లిష్ట అంశాల పరిష్కారానికి ఒక ప్రత్యేక సంస్థ అవసరమని భావించిన ప్రభుత్వం, గత ఏడాది జూలైలో హైడ్రా అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు- చేసింది. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ సంస్థ పనితీరు, భవిష్యత్ దిశపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు. ఇది కొత్త ప్రోగ్రామ్, కాబట్టి ఇంకా చాలా తెలుసుకోవాల్సి ఉంది. సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ, మేము బాగానే పనులు చేస్తున్నాం. తప్పులు జరిగితే వాటిని సమీక్షించుకుంటాం అన్నారు. హైడ్రా ఏర్పాటు- తర్వాత ప్రభుత్వమే జిహెచ్‌ఎంసి యాక్ట్‌లో మార్పులు చేసి సంబంధిత అధికారాలు కల్పించిందని కమిషనర్ తెలిపారు. ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సహకరిస్తున్నారని చెప్పారు. వరదల్లో మురుగు నీరు సమస్యలను పరిష్కరించడం, అకాల వర్షాల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టడం,

## అమెరికాలో ఘోరరోడ్డు ప్రమాదం

ఐదుగురు యాత్రికుల దుర్మరణం

## బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి..

### అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు
### వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

**హైదరాబాద్,ఆగస్ట్23:**
ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు- నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్ఎఫ్




## మంచి చేస్తుంటే అడ్డుపడడం సహజం

మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ



## నిస్వార్థ రాజకీయ నేత సురవరం !

రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... అన్న కాలంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ..అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజకీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్రపోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టినవారు గిట్టక మానరు...అయితే జీవించినంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం. ఎప్పుడూ ప్రజల గొడవతోనే ఆయన జీవితం ముడిపడి ఉండేది. తెలంగాన కమ్యూనిస్టు దిగ్గజాలలో గతేడాది సీతారాం ఏచూరిని కోల్పోయాం. ఏడాదిలోపే ఇప్పుడు సురవరంను కోల్పోయాం. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు కనుమరుగు అవుతున్నారు. గట్టిగా నిలబడే నేతలు లేకుండా పోతున్నారు. ఈ క్రమంలో సురవం వృద్ధాప్య కారణాలతో మనలను వీడిపోయారు. ఆయన రాజకీయాల్లో అజాతశత్రువు... అంతకు మించి నిస్వార్థ రాజకీయ నేత. పీడిత,తాడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తెలంగాణ ముద్దుబిడ్డ... చెప్పాలంటే అరుదైన



# స్పీకర్ నోటీసులపై సర్వత్రా ఉత్కంఠ

అన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటు-న్న పలువురు ఎమ్మెల్యేలు తాము బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతున్నామంటూ పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. సుప్రీంకోర్టు గడువు ముగిసేలోపు స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు. బీఆర్‌ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురికి శుక్రవారం నోటీసులు పంపించారు. వీరి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నది. వచ్చే వారం నుంచి వీరి విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నది. బీఆర్‌ఎస్ కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానిపై అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో స్పీకర్ చర్చించారని సమాచారం. ఆ తర్వాతే ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తున్నది. పార్టీ ఫిరాయించిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, తెల్లం వెంకట్రావు, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు

వేయాలని బీఆర్‌ఎస్ కోరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారందరికీ నోటీ-సులు ఇచ్చి, వివరణ తీసుకొన్న తర్వాత స్పీకర్ తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. కాగా, తనకు నోటీసులు అందాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.

# టెక్నికల్‌గా బీఆర్‌ఎస్‌లోనే ఉన్నా

గద్వాల,ఆగస్ట్ 23: టెక్నికల్‌గా తానింకా బీఆర్‌ఎస్‌లోనే ఉన్నానని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీస్‌లపై గద్వాల ఎమ్మెల్యే స్పందించారు.బీఆర్‌ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారని చెప్పారు. నోటీసుపై న్యాయనిపుణులతో మాట్లాడి వివరణ ఇస్తానని తెలిపారు. తాను అసలు పార్టీ మారలేదని, టెక్నికల్‌గా బీఆర్‌ఎస్‌లోనే ఉన్నానని వెల్లడించారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని చెప్పారు. ఇప్పటికీ తాను బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. మా కార్యాలయానికి స్పీకర్ నోటీ-స్ పంపారని తెలిపారు. నోటీ-స్‌పై న్యాయనిపుణులతో మాట్లాడి రి÷-లపై ఇస్తానన్నారు. అభివృద్ధి లక్ష్యంగానే తన చర్యలు ఉంటాయని చెప్పారు. తన నియోజక వర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినట్లు చెప్పుకొచ్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని బీఆర్‌ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారించిన న్యాయస్థానం స్పీకర్ చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ యాక్షన్‌లోకి దిగారు. వచ్చే వారం నుంచి విచారణ ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీ-సులు ఇచ్చారు. వారి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి కూడా నోటీ-సులు ఇచ్చే అవకాశం ఉంది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీ-సులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటీ-సులపై తాజాగా గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్పందించారు. స్పీకర్ తమ కార్యాలయానికి నోటీసులు పంపారని.. వాటిని తమ పీఏలు తీసుకున్నారని తెలిపారు. తాను ఇంకా నోటీసులో ఏం ఉందో చదవలేదని పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నది అవాస్తవమని కీలక వ్యాఖ్యలు చేశారు.

తనని నమ్ముకున్న ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తన అడుగులు ఉంటాయని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని వివరించారు. చట్టాలను గౌరవించే వ్యక్తిని.. చట్టానికి లోబడి నిర్ణయం తీసుకుంటానని పేర్కొన్నారు. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్న గౌరవిస్తానని ఎమ్మెల్యే అన్నారు. తనకి బీఆర్‌ఎస్ నేతలతో సహ సంబంధాలు బాగానే ఉన్నాయన్నారు. తనకు మాజీ సీఎం కేసీఆర్ అంటే అపారమైన గౌరవం ఉందని తెలిపారు.

# బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి..

అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు- నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు- పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు

రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు- అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30-8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీ-టీ-లో -క్రై-మ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు- చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్ప అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిందని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు.

# నిస్వార్థ రాజకీయ నేత సురవరం !

మట్టిమనిషి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి తనవంతుగా దేశానికి ఋషిలా పనిచేశారు. సమస్యలు ఎక్కడున్నా వాటికోసం పోరాడేందుకు ఎప్పుడూ ముందుండే వారు. సమస్యలపై ఎంత గట్టిగా పోరాడేవారో ఆయన అంతకుమంచి సౌమ్యుడు. ఆయన సౌమ్యత్వానికి, పోరాటానికి పొంతన ఉండేది కాదు. కానీ జన్మతః వచ్చిన మృదు స్వభావం కారణంగా ఆయన అజాత శతృవు అయ్యారేమో అనిపిస్తుంది. ఎందుకంటే సురవరం అంటే నచ్చని నేత ఉండేవాడు కాదు. ఆయన మాట్లాడినంత సేపు ఇంకా మాట్లాడాలనిపిస్తుందని అనేవారు. సాదాసీదాగా ఉంటూ జాతీయరాజకీయాల్లో చెలామణి కావడం కష్టం. కానీ అది సాధ్యమని రుజువు చేసిన దిగ్గజనేత సురవం. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి కుమారుడు సుధాకర్‌రెడ్డి. అందుకేనేమో అటు తండ్రి, ఇటు పెదనాన్న వారసత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. ఒకవైపు పెదనాన్న సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను, మరోవైపు తండ్రి స్వాతంత్య్ర పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న సుధాకర్‌రెడ్డి... చిన్నవయసులోనే సమస్యలపై పోరుబాట పట్టిన తీరు అమోఘం. చిరు ప్రాయంలోనే ఆయన మెదడులో నాటుకున్న పోరాటస్ఫూర్తికి అది నిదర్శనంగా చూడాలి. కర్నూలులో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలో బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంపై నిరసన చేపట్టారు. అది ఉద్యమంగా రూపుదిద్దుకొని నగరంలోని మిగతా విద్యాలయా లకు వ్యాపించింది. విద్యార్థి దశలోనే సమస్యలపై శంఖారావం పూరించడం యనకు అక్కడితోఏ అబ్బింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. దివంగత జైపాల్ రెడ్డితో పాటు ఆయన కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో రాటుదేలారు. ఎన్నో వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారు. రెండుసార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని చెప్పక తప్పదు. ఆచన చేసిన పోరాటలు,ప్రజా ఉద్యమాల పట్ల ఉన్న నిబద్ధత కారణంగా ప్రజానేతగా సురవరం గొప్ప పేరు సంపాదించుకున్నారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేశారు. తెలంగాణ మట్టి బిడ్డగా, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది విడదీయరాని అనుబంధం. ఏఐఎస్‌ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన

కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. చంద్రరాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 1960లో ఏఐఎస్‌ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.

1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ- 62రోజుల పాటు- చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్‌ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్‌ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్‌ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన దిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్‌ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు. 1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ- సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ- చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇలా ఒక్కో మెట్టు ఎక్కినా, ఒదిగే ఉన్నారు. ఇంతటి ఉన్నత లక్షణాలు, ఉదాత్త ఆశయాలు కలిగిన సురవరం మనవాడు కావడం మన అదృష్టం.



# హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

పర్యావరణ పరిరక్షణ,

చెరువులు-నాలాలను రక్షించడం హైడ్రా ప్రధాన లక్ష్యమని కమిషనర్ చెప్పారు. నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులు చేశాం. సిబ్బంది చేతనే మ్యాన్‌హోల్స్, నాలాలు క్లీన్ చేయించాం. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో కొన్ని ఫోర్కాస్ట్ ఇబ్బందులు ఉన్నా, ఇప్పుడే చేస్తున్న పనులు వచ్చే 100 ఏళ్లకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. 65 శాతం చెరువులు మాయం అయ్యాయి. పొల్యూషన్ వల్ల అనేక సమస్యలు వచ్చాయి. వాటిని అడ్డుకోవాలి. ఈ÷ూ పేరుతో చెరువులు కొట్టేయాలని చూస్తే ఊరుకోం. చెరువుల మాదిరిగా నాలాలను కూడా నోటిఫై చేసి కబ్జాలను నిరోధిస్తాం అని హెచ్చరించారు.

అలాగే, బతుకమ్మ కుంట, కూకట్పల్లి చెరువుల అభివృద్ధి పనులు చేపట్టిన తర్వాత స్థానికులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. హైడ్రా ఏర్పడి సంవత్సరం పూర్తయిందని, ఈ కాలంలో అనేక కార్యక్రమాలు అమలు చేశామని కమిషనర్ తెలిపారు. తక్కువ మ్యాన్‌పవర్‌తో ఎక్కువ ప్రొడక్టివిటీ- సాధించాం. ఇప్పటి వరకు 500 ఎకరాలను కాపాడగలిగామని గర్వంగా చెప్పారు.

# అమెరికాలో ఘోరరోడ్డు ప్రమాదం

న్యూయార్క్,ఆగస్ట్ 23(: అమెరికాలోని న్యూయార్క్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెంబ్రోక్ శివారులో యాత్రికుల బస్సు బోల్తాపడడంతో ఐదుగురు దుర్మరణం చెందారు. పలువురు గాయపడడంతో హెలికాప్టర్లలో వారిని ఆస్పత్రికి తరలించారు. 50 మంది బస్సులో నయాగారా నుంచి న్యూయార్క్‌కు వెళ్తుండగా అదుపు తప్పి బోల్తాపడింది. ప్రయాణికులు సీటు- బెల్ట్ ధరించకపోవడంతో త్వరగా బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భారత్, చైనా, ఫిలిఫ్పీన్స్‌కు చెందిన యాత్రికులు నయాగారా జలపాతం అందాలను వీక్షించి వస్తుండగా ఈ ప్రమాదం చోటు-చేసుకుంది. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో క్రేన్ సహాయంతో వాహనాన్ని పక్కకు తొలగించారు. ఈ ఘటన న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హోచుల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# మంచి చేస్తుంటే అడ్డుపడడం సహజం

హైదరాబాద్,ఆగస్ట్23: సాధారణంగానే ఏదైనా మంచి పని చేసేటప్పుడు కొందరూ కావాలనే అడ్డుపడుతుంటారని మూసీ విషయంలోనూ ఇదే జరుగుతోందని, భావి తరాల కోసం నీటి వనరుల పరిరక్షణలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణను రోల్ మోడల్ గా నిలుపుతామని మంత్రి శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా తెలంగాణ స్టేట్ రీజినల్ ఛాప్టర్ ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్ లోని పార్క్ హయాత్ హోటల్ లో 'పాలసీస్ అండ్ స్ట్రాటజీస్ టూవార్డ్స్ బయోఫిలిక్ అర్బనిజం' అనే అంశంపై ఏర్పాటు- చేసిన సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాల అభివృద్ధికి సరైన ప్రణాళికే పునాది అని అన్నారు. పర్యావరణం, సుస్థిరత లేకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదన్నారు. భవనాలను నిర్మించడమే అభివృద్ధి కాదని, ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణతో కూడిన వృద్ధి ఆవశ్యకమన్నారు. ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది అని నొక్కి చెప్పారు. మనం రూపొందించే ప్రతి విధానం, కాపాడే ప్రతి అడవి, పునరుద్ధరించే ప్రతి నది, సృష్టించే ప్రతి జీవనోపాధి - ఇవన్నీ తరాల మధ్య న్యాయానికి సంకేతాలని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం అభివృద్ధి, కార్బన్ - న్యూట్రల్ గ్రోత్, జల సంరక్షణ, సుస్థిర రవాణాలో తెలంగాణ అవలంభిస్తున్న విధానాలు, తీసుకున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటే సుస్థిరాభివృద్ధితో కూడిన నగరాలను అభివృద్ధి చేయొచ్చన్నారు. వాతావరణ మార్పులు, పట్టణ వరదలు, పర్యావరణ కాలుష్యం, భూగర్భ జలాల తరుగుదల, పట్టణీకరణ, తరిగిపోతున్న పచ్చదనం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని నగర ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీ-పీఐ ప్రెసిడెంట్ ఎన్ కే పటేల్, సెక్రటరీ జనరల్ కుల్ శ్రేష్ఠ, కో-ఆర్డినేటర్(-టె-క్నో అడ్మిన్) ప్రదీప్ కుమార్, ఐటీ-పీఐ - తెలంగాణ రీజినల్ ఛాప్టర్ ఛైర్మన్ ఎస్.దేవేందర్ రెడ్డి, కార్యదర్శి కె.మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 5 లక్షలతో పేదల ఇంటి నిర్మాణం అసాధ్యం

**కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి**

**మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ**

హైదరాబాద్,ఆగస్ట్23: బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని

ఈ-టె-ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ- అయ్యారు.

ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమంట్ పక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు.

అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు-ందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిఫెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60-80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉఈ సమావేశం ఏర్పాటు- చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ-, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

# విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు అవకాశం

**విద్యార్థులు సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి ప్రోత్సహించడమే బ్యాగ్ లెస్ డే ముఖ్య ఉద్దేశం.**

**అనుదీప్ దురిశెట్టి**

**జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల నాలుగో శనివారం బ్యాగ్ లెస్ డే అమలు**

**మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం**

**స్థానిక ఇందిరనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, బ్యాగ్ లెస్ డే కార్యక్రమంలో విద్యార్థుల నైపుణ్యాలను తిలకించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం,ఆగష్టు 23 (అక్షరం న్యూస్)**

విద్యార్థుల్లో అభిరుచి, ఆసక్తిని బట్టి ఆటలు, సంగీతం, నృత్యం, కళలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి ప్రోత్సహించడమే బ్యాగ్ లెస్ డే ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. పిల్లలకు చదువుల ఒత్తిడిని తగ్గిస్తూ, ఏకాగ్రతను పెంచుతూ ఉల్లాసపూరిత వాతావరణం ఉండేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. శనివారం, నెలలో నాలుగవ శనివారం నిర్వహించే బ్యాగ్ లెస్ డే కార్ర్యకమంలో భాగంగా స్థానిక ఇందిరనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులు కాగితపు బొమ్మలు పూలతో కలిపి చేసిన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలకడంతో కలెక్టర్ మురిసిపోయారు. పిల్లలు తయారు చేసిన గ్రీటింగ్ కార్డ్స్, పోస్టర్ డిజైనింగ్, ఫజిల్స్ సాల్వింగ్, పేపర్ తో చేసిన పలు ఆకృతులను కలెక్టర్ తిలకించారు. నృత్యం, సంగీతం, పలు గీతాలు, గేయాలాపన, ప్రసంగాలు వంటి ప్రదర్శనలను ఆస్వాదించారు. ముఖ్యంగా మట్టి, పిండితో వినాయక విగ్రహాలు తయారు చేసిన విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులపై పుస్తకాలు, హెూంవర్క్ బరువును తగ్గించి, ఆటపాటలు, క్రీడలు, కళలు, పర్యావరణ పరిరక్షణ అవగాహన, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేందుకు వీలు కల్పించడం, చదువులపై ఏకాగ్రత పెంచడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు తమ బరువైన బ్యాగులను నెలలో ఒక్కసారైనా పాఠశాలలకు తీసుకెళ్లకుండా ఆనందాన్ని కలిగించేందుకు వీలును బట్టి మ్యూజియం, చారిత్రక ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల సందర్శన, సైన్స్ ప్రయోగాలు, విద్యపై స్కిట్, పతంగుల తయారీ, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గణిత కార్నర్, రంగోలి, మోడల్ ఎన్నికలు, మాక్ అసెంబ్లీ, ఆర్థిక లావాదేవీల నిర్వహణ, బేస్డ్ లెర్నింగ్, ఆటలు, సంగీతం, నృత్యం, కళలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి విద్యార్థులకు అవకాశం లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ ఉత్తమ రచనలను కళాత్మక రూపంలో ప్రదర్శించడానికి ఆసక్తిగా పాల్గొంటారని, సెలవుదినానికి ముందు రోజు విద్యార్థులు సంతోషంగా ఉండటం చాలా బాగుంటుందని అన్నారు. సమూహంగా నైపుణ్య కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు కలుగుతుందని తెలిపారు. ప్రతి నెలలో నాలుగో శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో బ్యాగ్ లెస్ డే గా అమలు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పండుగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతగా వినాయక చవితి పండుగ రోజున మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని కలెక్టర్ కోరారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కన పెట్టి, పర్యావరణ హిత మట్టి గణపతులకు ప్రాధాన్యమిద్దామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. కలెక్టర్ సందర్శన సమయంలో ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు

# పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా బ్యాగ్ లెస్ డే నిర్వహణ

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు,**

**సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ**

**బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా గడిపేలా చర్యలు**

**బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం విద్యార్థులు**





**ఖమ్మం,ఆగష్టు 23 (అక్షరం న్యూస్)**

పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ప్రతి నాల్గవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించడానికి వచ్చిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలిసారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం, ట్రెజరీ, ఇతర శాఖలకు వెళ్లి పిల్లలు విజిట్ చేసి వాటి పని తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలతో మాట్లాడి సమీకృత జిల్లా కలెక్టరేట్ సందర్శనలో ఏమేమి గ్రహించారో అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే అమలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇక నుంచి ప్రతి నెలా 4వ శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే జరుగుతుందని అన్నారు. బ్యాగ్ లెస్ డే రోజున పాఠశాలల్లో క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కూరగాయల మార్కెట్ల సందర్శన, సర్వే నిర్వహణ, బుక్ ఫేర్ నిర్వహణ వంటి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక నైపుణ్యాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వృత్తిపరమైన, వివిధ పనులకు సంబంధించిన నైపుణ్యాలపై ఉన్నత తరగతి విద్యార్థులకు అవగాహన, అనుభవం కల్పించేలా కార్యక్రమాల అమలుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా, ఉల్లాసంగా గడిపేలా మంచి కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు తెలిపారు.

బ్యాగ్ లెస్ డే లో భాగంగా పిల్లలకు పాఠశాలలో పాఠ్యాంశాల బోధన కాకుండా ఆటలు, ఇతర వినోద కార్యక్రమాలు, సామాజిక ప్రోగ్రాం, నైపుణ్య శిక్షణ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తరగతి గది బోధనకు బదులుగా ఆచరణాత్మక, ఇంటరాక్టివ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, జెడ్.పి.హెచ్.ఎస్. వివి పాలెం హెడ్మాస్టర్ శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు ఏ. రమాదేవి, డోరిస్, శైలజ, మాధవి, దాస్, వెంకటేశ్వర్లు నగేష్, నాగులు, పుల్లయ్య, పిఈటి ఆదర్శ్ కుమార్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళలకు ఉపాధి కల్పించడం సంతోషం

**ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్**






**భద్రాచలం,ఆగష్టు 23 (అక్షరం న్యూస్)**

గిరిజన మహిళలు స్వశక్తితో చిన్న తరహా కుటీర పరిశ్రమలు నెలకొల్పుకొని వారి కుటుంబాన్ని పోషించు కోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషకరమని, వారు తయారు చేస్తున్న కందిపప్పు బ్రాండింగ్, డిజైనింగ్ చేసి మార్కెట్ పరంగా వెసులుబాటు కల్పించి ఆర్థికంగా లాభాల బాటలో నడిచే విధంగా కృషి చేస్తున్నట్లు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శనివారం అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో నెలకొల్పిన సమ్మక్క సారక్క మహిళ కందిపప్పు ఉత్పత్తి కేంద్రంను యూనిట్ ను ఐటీడీఏ పీఓ బి రాహుల్ ఆదేశాల మేరకు ఐటీడీఏ, ఐటీసీ సంస్థ అధికారులు సందర్శించి మహిళలు తయారు చేస్తున్న కందిపప్పును పరిశీలించారు. కందిపప్పు ఉత్పత్తి కేంద్రం వివరాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన గిరిజన మహిళలు 05 గురు 13.37 లక్షల సబ్సిడీతో 22.29 లక్షల ఖర్చుతో నిర్మాణం చేపట్టిన కందిపప్పు ఉత్పత్తి కేంద్రం యూనిట్ ను గిరిజన మహిళలు అందరూ కలిసికట్టుగా ఉండి చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. వారు తయారు చేస్తున్న కందిపప్పును పాలిష్ లేకుండా మరియు పాలిష్ తో ప్రజలకు సరసమైన ధరలకు అమ్మకాలు జరుపుకోవడానికి, ప్రజలు ఆకర్షించే విధంగా ప్యాకింగ్, డిజైనింగ్ బ్రాండింగ్ రూపొందించి మార్కెట్ సౌకర్యం కల్పించే విధంగా ఐటీసీ వారి సహకారంతో ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. గిరిజన మహిళలు తయారుచేసిన కందిపప్పును చక్కటి డిజైనింగ్ ప్యాకింగ్ బ్రాండింగ్ సౌకర్యం మహిళల సహకారంతో, ఐటీసీ వారి చేయూతతో చక్కటి డిజైనింగ్ తో రూపొందిస్తామని, మహిళలు మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని అమ్మకాలు జరుపుకొని లబ్ధి పొందాలన్నారు. ప్రజల డిమాండ్ ను బట్టి పాలిష్ లేక అని పాలిష్ లేకుండా కందిపప్పును మీ గ్రామంలోని పక్క మండలాలలోని గ్రామాలలోని కిరాణా షాప్ లు, సంతలు ఇంటింటికి తిరిగి అమ్మకాలు జరుపుకోవాలని, ముడి సరుకులు నాణ్యతతో కూడినవి కొనుగోలు చేసి, స్వచ్ఛమైన కందిపప్పును అమ్మకాలు జరిపి పరిశ్రమలు లాభాల బాటలో నడిపించుకునే విధంగా మహిళలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ సంస్థ మేనేజర్ చెంగల్ రావు, డిజైనింగ్ ప్యాకింగ్ కోఆర్డినేటర్ బేగ్, రామ్ కుమార్ యూనిట్ మహిళలు ఇర్పా సావిత్రి, స్వప్న, జ్యోతి, సుహాసిని, సోయం సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై రాజకీయం మానండి

**యూత్ అధ్యక్షుడు సంతోష్ నాయక్**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్ట్ 23/అక్షరం న్యూస్:** రైతుల పై రాజకీయం చే యడం సరైనది కాదని ఎల్లారెడ్డి మండల యూత్ అధ్యక్షుడు సంతోష్ నాయక్ శని వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కేంద్ర ప్ర భుత్వం తెలంగాణకు కేటాయించవలసిన రసాయన ఎరువులను కేటాయించకుండా సరఫరా చేయకపోవడం దారుణమని పే ర్కొన్నారు బీజేపీ పాలిత రాష్ట్రాలకు యూ రియాను సరఫరాచేసితెలంగాణ రాష్ట్రాని కి రావలసిన వాటా కంటే తక్కువ యూరి య సరఫరా చేసి రైతులపై రాజకీయం చే యటం మానుకోవాలని సూచించారు తె లంగాణ రైతులకు కావలసిన యూరియా వాటానుకేంద్ర ప్రభుత్వంవెంటనేసరఫరా చే యాలని డిమాండ్ చేశారు రైతుల పట్ల రా జకీయ పార్టీలు రాజకీయం చేయడం సరి కాదని పార్టీలకతీతంగా బీజేపీ ప్రజాప్రతిని ధులుసంబంధిత కేంద్రమంత్రి వద్దకు అఖి లపక్షాన్ని తీసుకెళ్లి రాష్ట్రాని కిరావలసిన ర సాయనఎరువులు వచ్చేలా కృషి చేయాల ని ఆయన డిమాండ్ చేశారు

## అబద్దపు ఆరోపణలు చేస్తే సహించేది లేదు.

**కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డి శ్రీనివాస్**



**కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 23/అక్షరం న్యూస్:** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అబద్దపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా ప్రజలను కాలయాపన చేస్తూ వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే లబ్ధిదారులందరికీ కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని మాట ఇచ్చి అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డును పంపిణీ చేసిందని అన్నారు. నియోజకవర్గంలో ఇంతవరకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్యే అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని నిజాలు తెలుసుకొని మాట్లాడాలని శ్రీనివాస్ ఎదవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రతి పేదవారికి అందే విధంగా హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటిస్తూ సంక్షేమ పథకాలపై పర్యవేక్షణ చేస్తున్నారని, అసలైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తప్పుడు ఆరోపాలు చేస్తే సహించేది లేదని టిఆర్ఎస్ నాయకులను శ్రీనివాస్ హెచ్చరించారు.

# ఆదివాసులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

**సర్వేనెంబర్ 62, 65 భూములు ప్రజలకు పంచాలి**



**భద్రాచలం,ఆగష్టు 23 (అక్షరం న్యూస్)**

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఐటిడిఏ పిఓ రాహుల్ కి శనివారం వినతి పత్రం అందజేశారు. చర్ల మండలం మామిడి గూడెనికి చెందిన 50 కుటుంబాలు 1995 నుంచి గత 30 సంవత్సరాలుగా సర్వేనెంబర్ 62, 65 లో సాగులో ఉన్నారని, ఈ మధ్యకాలంలో దుమ్ముగూడెం రేంజ్ కి చెందిన అటవీశాఖ అధికారులను అక్రమంగా భూమి లోకి వచ్చి ఆదివాసులు బెదిరించి పంటలను పీకేసి, మొక్కలు నాటి, నాటిన మొక్కలను సిబ్బందితో తొలగింపజేసి ఆదివాసీలే తొలగించినట్టుగా అక్రమ కేసులు నమోదు చేశారని, తక్షణమే వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఆ భూములను ఆదివాసి ప్రజలకు పంచాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రంలో పేర్కొని శనివారం చర్ల మండలంలో పర్యటించిన ఐటీడీఏ పిఓ రాహుల్ కి వినతిపత్రం అందజేశారు.

అనంతరం న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ చర్ల మండలంలో ఆదివాసి ప్రజలకు హక్కులు ఉన్నా, భూమిలోకి పోయే పరిస్థితిని అటవీ అధికారులు కల్పించడం లేదని సాగులో ఉన్న భూములను గుంజుకొని అమాయకులైన ఆదివాసులపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ చర్యలను ఉపసంహరించుకోవాలన్నారు. గతంలో కూడా అటవీ అధికారులకు గుర్తు చేశామని అయినా మామిడిగూడెంకి చెందిన తొమ్మిది మంది మహిళలని అరెస్టు చేసి ఏడుగురుపై కేసు నమోదు చేసి ఒకరిని వదిలిపెట్టి ఇంకొకరు ఎటుపోయారో తెలియని పరిస్థితిలో ఉన్నదని ఆచూకీ దొరకడం లేదని వారు పిఓకి గుర్తు చేశారు. తక్షణమే ఆ మహిళ ఆచూకీ తెలపాలని సర్వేనెంబర్ 62, 65 భూములు ఆదివాసి ప్రజలకు పంచాలని 1/70 యాక్టు ఏజెన్సీ చట్ట ప్రకారం ఇక్కడ ఆదివాసులని, అధికారులు గానీ నియమించాలని సామాజిక వర్గాల తోటి అధికారం చెలా ఇస్తున్నారని ఇది మానుకోవాలని వారన్నారు. ఏ సామాజిక వర్గమైన పేద ప్రజలకు న్యాయం చేసేటట్టుగా చట్టాలకు అనుకూలంగా లోబడి పని చేయాలని వారు గుర్తు చేశారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని ఇంకో మహిళ ఆచూకీ వెల్లడించాలని లేనిపక్షంలో దశల వారి ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా హెచ్చరిస్తున్నామన్నారు. అనంతరం పిఓ ఈ సమస్యని త్వరలోనే పరిష్కరిస్తామని ఫారెస్ట్ వారితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెల్లం రామకృష్ణ, తెల్లం పెంటమ్మ, కొమరం సమ్మయ్య, చల్లం శ్రీను, శ్యామల అరుణ, తెల్లం వెంకటరమణ, కొమరం రామక్క తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 26 లోపు టిఎంఆర్ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

**ఖమ్మం,ఆగష్టు 23 (అక్షరం న్యూస్)**

ఆగస్టు 26 లోపు మైనారిటీ అభ్యర్థులు ఉమ్మడి జిల్లాలోని టి.ఎం.ఆర్. జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని మైనారిటీ ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం.జె. అరుణ కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి గల మైనార్టీ (ముస్లింలు, క్రైస్తవులు, పార్సీలు, జైనులు, సిక్కుల) విద్యార్థుల నుంచి ఖమ్మం ఉమ్మడి జిల్లా లోని టిఎంఆర్ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి ఆఫ్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఎంపీసీ/బైపీసీ గ్రూపులలో ఖమ్మం ఉమ్మడి జిల్లాలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియేట్ చదువుతున్న విద్యార్థులు టిఎంఆర్ జూనియర్ కళాశాలలో ప్రవేశానికి అర్హులని, ఆసక్తి గలవారు తమ దరఖాస్తులను ఆగస్టు 26 లోపు సమర్పించాలని, ప్రవేశ పరీక్ష ఆగస్టు 29న జరుగుతుందని అన్నారు. టిఎంఆర్ జూనియర్ కళాశాల వివరాల కోసం విద్యార్థులు ఖమ్మం బాలికలు సిఓఈ కేంద్రం, కొత్తగూడెం బాలురు సిఓఈ కేంద్రం ఫోన్ నెంబర్ లు 9154365017, 7893116918 నందు సంప్రదించాలని మైనారిటీ ప్రాంతీయ సమన్వయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఓట్ చోరీపై రాష్ట్రంలోనూ నిరసనలు

## లోగోను ఆవిష్కరించిన సిఎం రేవంత్

## పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు

## బిసి బిల్లుపై సుప్రీంలో సవాల్‌కు నిర్ణయం

## కెసిఆర్ సవరణతో బిసిలకు తీరని అన్యాయం

## గాంధీభవన్ సమావేశంలో సిఎం రేవంత్ వ్యాఖ్యలు

హైదరాబాద్,ఆగస్ట్23: ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల భాజపాపై విమర్శలు ఎక్కుపెట్టిన విషయం తెలిసిందే. ఓట్ల చోరీని అడ్డుకుందామని.. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతిద్దామని పిలుపునిచ్చారు. రాహులం చేస్తున్న ఆందోళనకు మద్దతుగా రాష్ట్రంలోనూ ఆందోళనలునిర్వహించాలని నిర్ణయించారు. ఇకపోతే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన నేతలు.. పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు- ఇవ్వాలని నిర్ణయించారు. శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో పలు అంశాలపై నేతలు చర్చించారు. రాష్ట్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న కమిటీల నిర్మాణంపై చర్చించారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీ, గద్దీ ఛోడ్ ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. యూరియా కొరతపై భారత రాష్ట్ర సమితి, భాజపా చేస్తున్న రాజకీయాలు కూడా నేతల మధ్య చర్చకు వచ్చినట్టు- సమాచారం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ తెచ్చామని పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి ఆర్డినెన్సు తెచ్చామని.. దాన్ని గవర్నర్ కేంద్రానికి పంపారని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో బీసీలకు మేలు జరగాల్సిందేనని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబడాలన్న సీఎం రేవంత్.. కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదన్నారు. 90 రోజులలో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపైన సుప్రీం కోర్టులో మన రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించామని సీఎం చెప్పారు. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుందని చెప్పారు. విడిగా సుప్రీం కోర్టుకు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి చాల సమయం పడుతుందని స్పష్టం చేశారు.

బీఆర్‌ఎస్, బీజేపీ కలిసి యూరియా కొరత పైన డ్రామాలు ఆడుతున్నాయని సీఎం విమర్శించారు. యూరియా ఇచ్చే పార్టీకే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటిఆర్ అనడంలోనే వాళ్ల తీరు అర్థం అవుతుందని సీఎం ఎద్దేవా చేశారు. యూరియా కోసం నాలుగు సార్లు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అనుప్రియా పటేల్ ను కలిశానని.. యూరియా పంపిణీ పైన క్షేత్రస్థాయిలో మానిటరింగ్ ను పెంచాలని సీఎం అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర





వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి
వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేతలు వీహెచ్, జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నేడు మఖ్దూం భవన్‌కు సురవరం భౌతిక కాయం

## సురవరంకు దత్తాత్రేయ నివాళి

హైదరాబాద్,ఆగస్ట్23: శుక్రవారం కన్నుమూసిన సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి (83) భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం 9 గంటలకు గచ్చిబౌలిలోని కేర్ హాస్పిటల్ నుంచి మఖ్దూం భవన్‌కు తరలించనున్నట్లు- సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు, ప్రజల సందర్శనార్థం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మఖ్దూం భవన్‌లో భౌతికకాయాన్ని ఉంచనున్నట్లు- తెలిపారు. అక్కడి నుంచి గాంధీ మెడికల్ కాలేజీ వరకు అంతిమ యాత్ర నిర్వహించనున్నట్లు- చెప్పారు. వైద్యవిద్యార్థుల పరిశోధన కోసం సాయంత్రం 5 గంటలకు సురవరం పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించనున్నట్లు- ఓ ప్రకటనలో తెలిపారు. ఇదిలావుంటే భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, లోక్‌సభ మాజీ సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల బండారు దత్తాత్రయ తీవ్ర సంతాపాన్ని తెలియజేసారు. సురవరం భౌతికకాయానికి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. విద్యార్థి నాయకునిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగిన సురవరం సుధాకర్ రెడ్డి చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని దత్తాత్రేయ కొనియాడారు. నల్గొండ లోక్‌సభ సభ్యునిగా పార్లమెంటు-లో చురు-కై-న పాత్ర పోషించి అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించారన్నారు. లోతైన జ్ఞానమున్న నాయకులని, నీతి నిజాయితీకి మారుపేరని పేర్కొన్నారు. సిద్ధాంత వైరుధ్యం ఉన్నప్పటికీ సురవరం సుధాకర్ రెడ్డి విమర్శలు సున్నితంగా చేసేవారని, అనేక విషయాలపై తనతో చర్చించి సమాధానం కూడా సూచించేవారని గుర్తుచేసుకున్నారు. తాను ఆహ్వానించినప్పుడు అనేక సార్లు 'అలై బలై' కార్యక్రమంలో పాలొన్నారన్నారు. మంచి మిత్రుడిని కోల్పోయానని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చాలని.. కష్ట సమయాన ఈ బాధను తట్టు-కోవాలని... కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు- దత్తాత్రేయ పేర్కొన్నారు.

# యూరియా సరఫరా పెంచేందుకు అన్ని చర్యలు

## మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్23: రాష్ట్రానికి యూరియా సరఫరాను పెంచేందుకు మా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ప్రతిపక్షాల దుష్ప్రచారంతో రైతులు ఆందోళనకు గురి కావొద్దని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సి ఎల్) యాజమాన్యం, వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎఫ్‌సిఎల్ లో ఉత్పత్తి నిలిచిపోవడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ సీజన్ లో 145 రోజుల్లో 40 రోజులు మాత్రమే ప్లాంట్ పనిచేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తరచూ ఇలాంటి పరిస్థితులు తలెత్తుతుంటే శాశ్వత చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆర్‌ఎఫ్సీఎల్ సీఈవో అలోక్ సింఘాల్ ను ప్రశ్నించారు. మిమ్మల్ని మేం కేవలం వ్యాపారవేత్తలుగా మాత్రమే చూడటం లేదని, రాష్ట్రాభివృద్ధిలో మాతో కలిసి నడిచే భాగస్వామిగా చూస్తున్నామని స్పష్టం చేశారు. ప్లాంట్ పునరుద్ధరణకు రూపొందించిన యాక్షన్ ప్లాన్ ను సమీక్షించి మార్గనిర్దేశర చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణను చూడవద్దన్నారు. రామగుండంలో ఉత్పత్తి ప్రారంభమయ్యే వరకు ఆర్‌ఎఫ్సీఎల్ మాతృ సంస్థ ఎన్‌ఎఫ్‌ఎల్ కు సంబంధించిన ఇతర ఎ÷-లాంట్ల నుంచి తెలంగాణకు ప్రతి రోజు ఒక రేకు యూరియాను సరఫరా చేసేలా చొరవ చూపాలని కోరారు. ఈ విషయంలో మీకేమైనా ఇబ్బందులుంటే కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని భరోసానిచ్చారు. సమావేశంలో స్పెషల్
సీఎస్ సంజయ్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఆర్‌ఎఫ్సీఎల్ రామగుండం యూనిట్ హెడ్, జీఎం రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# మీకు సమస్య ఉంటే మా ఉత్పత్తులు కొనకండి

## పాక్, అమెరికాల బంధంపైనా కామెంట్స్

## ట్రంప్ సుంకాలపై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు

## ఢిల్లీలో జరిగిన సదస్సులో పాల్గొన్న జైశంకర్

న్యూఢిల్లీ,ఆగస్ట్23: రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దంటూ భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ ఘాటుగా స్పందించారు. భారత్ నుంచి చమురు, రిఫైన్డ్ ఉత్పత్తులు కొనుగోలుపై ఏదైనా సమస్యలు ఉంటే ఇక్కడి ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అన్నారు. వ్యాపార అజెండాతో సాగుతున్న అమెరికా యంత్రాంగానికి మద్దతిస్తున్న కొన్ని దేశాలు ఇతరులపై నిందలు వేసే ప్రయత్నాలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా నిర్వహించిన ఏ అధ్యక్షుడిని గతంలో చూడలేదన్నారు. వాణిజ్య అంశాలతో పాటు- వాణిజ్యేతర వ్యవహారాలకు టారిఫ్‌లు వినియోగిస్తుండటం కొత్తగా ఉందని ఉన్నారు. ఒక్క భారత్‌తోనే కాకుండా ప్రపంచంలోని చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న విధానం ఇలాగే ఉందన్నారు. వాణిజ్య సుంకాలను 50 శాతానికి పెంచుతున్నట్టు- ట్రంప్ ప్రకటించడానికి ముందు రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తామెలాంటి చర్చలు జరపలేదని ఎనకానిక్ -టైమ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో జైశంకర్ తెలిపారు. భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని చెప్పారు. భారత్‌తో ఘర్షణపూరిత వాతావరణాన్ని కొనసాగిస్తున్న వేళ.. పాకిస్థాన్-అమెరికా మధ్య స్నేహం ఇటీవల పెరుగుతున్నట్లు- కనిపిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ రెండు దేశాల సంబంధాలపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలకూ ఓ చరిత్ర ఉందని, గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదేనన్నారు. ఈ సందర్భంగా ఒసామా బిన్ లాడెన్‌ను హతమార్చిన ఘటనను ఉటంకిస్తూ.. అమెరికా సైన్యం అబోటాబాద్‌లో జరిపిన ఆపరేషన్‌ను గుర్తుచేశారు. ఆ రెండు దేశాలకు పరస్పర చరిత్ర ఉంది. అంతేకాదు.. గతాన్ని విస్మరించిన చరిత్ర కూడా వారిదే. ఇటువంటివి మనం చూడటం కొత్తమీ కాదు. ఇదే అమెరికా సైన్యం అబోటాబాద్ వెళ్లి ఎవర్ని గుర్తించిందో మనందరికీ తెలుసు' అని జైశంకర్ పేర్కొన్నారు. వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11నాటి దాడికి సూత్రధారి బిన్ లాడెన్‌ను అమెరికా మట్టుపెట్టిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు



చేశారు. పలు దేశాల సైన్యాలు ఏవిధంగా పని చేస్తున్నాయనే విషయంపై జై శంకర్ మాట్లాడుతూ.. కొన్ని దేశాలు అవకాశవాద రాజకీయాలపై దృష్టి పెట్టినప్పుడు.. అవి అలా చేస్తూనే ఉంటాయి. అందులో కొన్ని వ్యూహాత్మకంగా లేదా ఇతర ప్రయోజనాల కోసం ఉండవచ్చని అన్నారు. ఇలాంటివి చూస్తున్నప్పుడు అమెరికాతో మనకు ఉన్న బలమైన సంబంధాలు ఏంటీ- ఏవి ముఖ్యమైనవనే అంశాలపైనా భారత్ దృష్టి సారిస్తుందన్నారు.

మరోవైపు అమెరికా కోసమే తాము ఉగ్రవాదులను పెంచి పోషించామంటూ పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల అంగీకరించిన విషయం తెలిసిందే. పహల్గాం దాడి తర్వాత భారత్‌తో నెలకొన్న ఉద్రిక్తతలపై ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. పశ్చిమదేశాల కోసమే మూడు దశాబ్దాల పాటు- తాము చెత్త పనులన్నీ చేస్తున్నామని అన్నారు. దానివల్ల చాలా ఇబ్బందులు పడ్డామని, చివరకు అది పొరబాటు- అని అర్థమైందన్నారు. ఈ క్రమంలోనే పాక్ సైన్యాధికారి ఇటీ-వల రెండుసార్లు వాషింగ్టన్‌లో పర్యటించడం, తదనంతరం ట్రంప్ యంత్రాంగం పాక్‌పై సానుకూల ధోరణి అవలంబించడం ఆ రెండు దేశాల సాన్నిహిత్యాన్ని స్పష్టం చేస్తోంది.

# చెన్నూరు ఎస్‌బిఐ వ్యవహారంలో విస్తుపోయే నిజాలు

## రూ.12.61 కోట్ల బంగారం, రూ.1.10 కోట్ల నగదు అపహరణ

## పోలీసులకు ఫిర్యాదు చేసిన బ్యాంక్ అధికారులు



చెన్నూరు,ఆగస్ట్23: మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని ఎస్‌బీఐ-2 బ్రాంచిలో బంగారం, నగదు భారీగా అపహరణకు గురైనట్లు- అధికారులు గుర్తించారు. బ్యాంకు అధికారుల ఆడిట్ నేపథ్యంలో ఈనెల 21న ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. గత 3 రోజులుగా బ్యాంకు, పోలీసు అధికారులు విచారణ జరిపారు. రూ.12.61 కోట్ల విలువైన బంగారం, రూ.1.10 కోట్ల నగదు అపహరణకు గురైనట్లు- తేలడంతో శనివారం బ్యాంకు అధికారులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకులో క్యాషియర్‌గా విధులు నిర్వహిస్తున్న మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం శెట్‌పల్లి గ్రామానికి చెందిన నరిగె రవీందర్
ప్రధాన సూత్రధారిగా అనుమానిస్తున్నారు. అతడితో పాటు- మరో తొమ్మిది మంది అనుమానితులను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. నరిగె రవీందర్, కొంగండి బీరేశ్, నరిగె సరిత, నరిగె స్వర్ణలత అలియాస్ గోపు, ఉమ్మల సురేష్, కొదటి రాజశేఖర్, గౌడ సుమన్, ఎసంపల్లి సాయికిరణ్, ఎల్.సందీప్, మోత్కూరి రమ్యలపై కేసు నమోదు చేసినట్లు- సీఐ తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టు-కుని బాధితులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఎస్‌బీఐ ప్రాంతీయ మేనేజర్ రితీశ్‌కుమార్ గుప్తా స్థానిక బ్యాంకులో విలేకరులతో మాట్లాడుతూ.. జరిగిన ఘటనపై తాము పూర్తి స్థాయిలో విచారణ జరిపి పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు- చెప్పారు. బ్యాంకు ద్వారా వినియోగదారులకు ఎలాంటి ఆర్థిక నష్టం వాటిల్లదని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

# నిత్యపెళ్లి కొడుకు ఆ కానిస్టేబుల్

## వరుసగా ఐదు పెళ్లిళ్లు చేసుకున్న ఘనుడు

## ఓ మైనర్ బాలిక ఉండడంతో బయటపడ్డ వ్యవహారం

## పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసిన పోలీసులు

**సూర్యాపేట,ఆగస్ట్23:**

సూర్యాపేట జిల్లాలో నిత్య పెళ్లికొడుకుగా చలామణి అవుతున్న కానిస్టేబుల్ కృష్ణంరాజుపై సూర్యాపేట గ్రామీణ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నడిగూడెం పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అతడు వరుసగా నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడని, అందులో మూడో వివాహం ఏడాది క్రితం సూర్యాపేట మండలానికి చెందిన పదోతరగతి బాలికతో జరిగినట్లు- ఇటీ-వల వెలుగు చూసింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ నరసింహ స్పందించి వారం రోజుల క్రితం కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. అతడి వృత్తి కానిస్టేబుల్ కానీ, మరోవైపు అతడో నిత్య పెళ్లి కొడుకు. ఓ మైనర్ అమ్మాయితో పాటు- నలుగురిని పెళ్లి చేసుకున్న అతను మరో పెళ్లికి సిద్ధమయ్యాడు. దీంతో అతనిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. సూర్యాపేట జిల్లాలోని నడిగూడెం పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ కృష్ణంరాజు (40)ని ఇటీవల సస్పెండ్ చేశారు. ఇప్పటివరకూ అతను ముగ్గురు మహిళలుతో పాటు- మైనర్ బాలికను కూడా వివాహం చేసుకున్నాడని.. ఐదో పెళ్లికి సిద్ధమయ్యాడని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికను పెళ్లి చేసుకున్నట్లు- విచారణలో తేలింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పి నరసింహ వెంటనే కృష్ణంరాజుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. మైనర్‌ను వివాహం చేసుకున్న ఘటనపై శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. కానిస్టేబుల్ వివాహం చేసుకున్న బాలిక వయసు 13ఏళ్లు కావడంతో ఆమె తల్లి నుంచి ఫిర్యాదు తీసుకుని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు- గ్రామీణ ఎస్సై బాలునాయక్ తెలిపారు. చివ్వెంల మండలానికి చెందిన కృష్ణంరాజు గతంలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన సమయంలో ఇసుక వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు- ఆరోపణలు రావడంతో సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత నడిగూడెం ఠాణాలో నియమించగా ప్రస్తుతం సూర్యాపేట కలెక్టరేట్‌లో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు.

# ఉత్తరాఖండ్‌లో మరోమారు వరదలు

## యువతి మృతి...మరో వ్యక్తి గల్లంతు

డెహ్రాడూన్,ఆగస్ట్23: ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు, వరదల పరిస్థితి కొనసాగుతోంది. చమోలి జిల్లాలోని థరాలి పట్టణంలో భారీ వర్షంతో తలెత్తిన వరదల దుర్ఘటనల్లో ఓ యువతి మృతి చెందింది. మరో వ్యక్తి జాడ తెలియకుండా పోయింది. ఈ జిల్లాలో ఇప్పటి పరిస్థితి గురించి అధికారులు శనివారం ప్రకటన వెలువరించారు. భారీ వర్షంతో ఈ పట్టణం అతలాకుతలం అయింది. అనేక చోట్ల ఇళ్ల వద్ద భారీ స్థాయిలో బురద మేటలు వచ్చి చేరాయి. అనేక మార్కెట్‌లలో అడుగుతీసి అడుగు వేయడానికి వీల్లేకుండా ఉంది. ప్రజలు ఎక్కడికక్కడ బందీ పరిస్థితిని ఎదుర్కొన్నారు.పూర్తి స్థాయిలో సహాయక చర్యలు చేపట్టినట్లు- రాష్ట్ర విపత్కర పరిస్థితుల నిర్వహణ కేంద్రం తెలిపింది. వరద కాలువ తున్ని గధేర పొంగిపొర్లుతూ సమీపంలోని పిందార్ నదిలో ఉధృత రీతిలో చేరుకునే క్రమంలో మధ్యలోని అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. దారి పొడవునా అనేక వాహనాలు బురదలో కూరుకుపొయ్యాయి. ఓ ప్రాంతంలో జరిగి,న దుర్ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. వరదల తీవ్రతకు ఓ వ్యక్తి కొట్టు-కుపోయాడు. ఇప్పటికీ అనేక చోట్ల పలువురి ఆచూకి లేకుండా పోయింది. పరిస్థితిపై ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. మహిళ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. సహాయక చర్యలకు ఆదేశించారు.



# నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు



హైదరాబాద్,ఆగస్ట్23:ప్రముఖ నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కారణంగా కరాటే కళ్యాణి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కొంతమంది ఆ గ్రూప్ మహిళలు పోలీసులను ఆశ్రయించారు. బంజారాహిల్స్ ఏసీపీ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు కాపీని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్‌బీటీ- నగర్ మార్కెట్‌లో గ్రూప్ మహిళలు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారంటూ కరాటే కళ్యాణి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని వారు మండిపడ్డారు. తమ ప్రాంతానికి ఎలాంటి సంబంధం లేని ఓ మహిళ కనీసం అక్కడి పరిస్థితులపై ఎలాంటి అవగాహన లేకుండా తమపై దుష్ప్రచారం చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాపేక్ష లేకుండా తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. లేడీ బౌన్సర్లు అంటూ ఆమె మాట్లాడిన తీరు తమను తీవ్రంగా కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కరాటే కళ్యాణిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు- చెప్పారు.

# ప్రజా సమస్యలపై పోరాడుదాం

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ మదన్ నాయక్

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 23/అక్షరం న్యూస్**

కేసముద్రం మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ అధ్యక్షతన లక్ష్మి సాయి గార్డెన్స్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి బీజేపీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ మదన్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల పేరిట ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ (బిఆర్ఎస్ ) పార్టీ నాయకులు రాబందుల్లా దూసుకుంటే దాదాపు 18 నెలలుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న దున్నపోతు మీద వర్షం పడినట్టు వ్యవహరిస్తుందని అన్నారు. ప్రజా సమస్యల మీద బిజెపి రాష్ట్రంలో అనేక ఉద్యమాలు చేపట్టి,కెసిఆర్ లో గద్దె దించడంలో ప్రధాన పాత్ర పోషించిందని గుర్తు చేసారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత కేసముద్రం మండలంలో ఉన్నటువంటి గ్రామాలు ఎటువంటి అభివృద్ధి చెందలేదని,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్ని స్తానిక సంస్థలకు సరైన సమయంలో ఎన్నికలు నిర్వహించక పోవట వలన గ్రామా పంచాయతిలకు రావలిసిన కోట్లాది రూపాయల కేంద్ర నిధులు మురిగి పోయి గ్రామిణా అభివృద్ధి కుంటుపడుతున్నది,గ గ్రామపంచాయతీలో లో పంచాయతి అధికారులకు పరిపాలన భారంవుతన్నది. కావున వెంటనే అన్ని స్తానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు.ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి కార్యకర్తలు పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమం అనంతరం కేసముద్రం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలిగా వెళ్లి కేసముద్రం మండలం లోని వివిధ గ్రామల ప్రజలు ఎదుర్కుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భముగ బిజెపి మండల అద్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ గత వారం పది రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని ఉప్పరపల్లి , ఇంటికన్నె,వేంకటగిరి, కాట్రపల్లి,అర్పనపల్లి, మహమూద్పట్నం, తాళ్ళపుసపల్లి, నారయణపురం ,అన్నారం,గాంధీ నగరం, సప్పిడిగుట్టతండ, కోరుకొండపల్లి,మేగ్య తండ,అనేక తండా గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు,రోడ్లపై నీళ్లు నిలవడం,బురద ఏర్పడటం, సీజనల్ వ్యాధుల వ్యాప్తి, డ్రైనేజీ వ్యవస్థలు మూసుకుపోవడం,మురుగు నీటి నిల్వతో సీజనల్ వ్యాధులు ప్రబలి గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని,కేసముద్రం మండలం లోని అన్ని గ్రామాలలో పారిశుద్యం,నీటి సరఫరా సరైన రోడ్డు,రవాణ,విద్యుత్,మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించాలి.భారీ వర్షాల కారణంగా ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా గ్రామాలలో పేరుకు పోయిన మురుగు నీరును తొలగించి బ్లీచింగ్ పొడరు చల్లి మరియు అంటువ్యాధులు ప్రబలకుండా నివారించాలి.మురుగు నీటి కాలువలను శుభ్రపరచాలి, పైప్‌లైన్ వ్యవస్థలను మెరుగుపరచి,గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలి.కేసముద్రం మండలం లోని గ్రామాలలో అంటు వ్యాధుల నివారణ కు మండల వైద్య శాఖా అధికారులచే తగు చర్యలు చేపట్టాలి.కల్వల గ్రామంలో మురుగు నీరు బయటకు పోయే కనీస వసతులు లేక పోవడంతో గ్రామస్థులు,ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.మెయిన్ రోడ్డు మరియు కాలనీల్లో డ్రైనేజీ లేకకపోవడంతో రోడ్లపైనే మురుగు నీరు,వరద నిరు ప్రవహిస్తోంది.దీంతో ఈగలు,దోమలు ఇళ్లలోకి వస్తుండడంతో అనారోగ్యానికి గురవుతున్నారు.గతంలో సెల్యులైటిస్, బోదకాలు ,డెంగ్యూ జ్వరాలతో కలువల బాదపడ్డారు.కావున ఆ గ్రామంలో మెయిన్ రోడ్డు మరియు కాలనీల్లో డ్రైనేజీ నిర్మించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల డిమాండ్ చేసారు. దీనికి తోడు ఇప్పుడు ఈ గ్రామంలో మనుషుల జనాభా కంటే కోతుల,కుక్కల సంఖ్యనే ఎక్కువగా ఉంది.భయటికి వెళ్ళాలంటేనే జనం భయపడుతున్నారు,గ్రామాల్లో ప్రజల పై కోతులు,కుక్కల దాడులు పెరిగి అనేక మంది ప్రజలు తీవ్ర గాయాల పాలైనారు.అంతే కాకుండా ఇక్కడ ప్రజలు ఆరుతడి పంటలు సాగు చేయడం వదిలేసారు.ఇప్పటికే ఇండ్లలన్నింటిని ద్వంసం చేస్తున్నాయి.గతంలో మనుషులని చూస్తే కోతులు భయపడి పరుగులు తీసేవి. కాని ఇప్పుడు కోతులను, కుక్కలను చూసి మనుషులు భయపడే పరిస్థితి నెలకొంది కావున కేసముద్రం మండలం లోని అన్ని గ్రామాలలో ఉన్న కోతుల,కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాటానికి తగు చర్యలు తీసుకోవాలని బిజేపి మండల శాఖ తరుపున డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు నాగేశ్వర చారి,ఉపేందర్ , మండల ఉపాధ్యక్షులు కొండపల్లి మహేందర్ రెడ్డి,నాగరాబోయిన చంద్రకళ, కార్యదర్శి జాటోత్ నరేష్ ,మాల్యాల రాములు, పూర్ణకంటి భాస్కర్,బండి వెంకన్న,శ్రీను,రమేష్ నాయక్ ,సురేష్ నాయక్,మంగా వెంకన్న,భుక్య విజయ్, జంగిటి అనిల్ ,సింగంశెట్టి మధుకర్ , పరకాల మురళీ మైనారిటీ మోర్చా నాయకుడు ఖాసిం తదితరులు పాల్గొన్నారు.





## గంధసిరి బొందయ్య గౌడ్ కి నివాళులర్పించిన మర్రి రంగారావు – చిలువేరు సమ్మి గౌడ్






**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 23/అక్షరం న్యూస్**

:–కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన గంధసిరి బొందయ్య మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు పిఎసిఎస్ చైర్మన్ మర్రి రంగారావు,గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ వెంట సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజులపాటి మల్లయ్య, మాజీ సర్పంచ్ గణపారపు సరిత రమేష్, మాజీ ఎంపిటిసి కోతి కొమురయ్య, వర్దెల్లి బాబు,అంబాల మురళి,కోతి వెంకటరమణ,మునికుంట్ల కన్నయ్య, వర్దెల్లి రాజు,గిరగాని శ్యామ్,చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

## సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటు

### – సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 23/అక్షరం న్యూస్ :**

–భారత కమ్యూనిస్ట్ పార్టీ ముద్దు బిడ్డ సిపిఐ మాజి జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి తీరని లోటని సిపిఐ కేసముద్రం మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ అన్నారు.ఈ సందర్బంగా సిపిఐ కేసముద్రం మండల సమితి ఆధ్వర్యంలో ప ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ మాట్లాడుతూ ఎ.ఐ.ఎస్.ఎఫ్ విద్యార్థి ఉద్యమం నాయకుడిగా మొదలైన రాజకీయ ప్రస్థానం,సి.పి.ఐ.ఉమ్మడిరాష్ట్ర కార్యదర్శి గా నల్లగొండ పార్లమెంటు సభ్యులు గా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కోసం, నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల కోసం పాదయాత్ర నిర్వహించి ఫ్లోరైడ్ సమస్యల పై పార్లమెంట్లో సుధీర్ఘ ఉపన్యాసం చేసి అహర్నిశలు ఉద్యమ పోరాటాలతో పాటు పార్టీ పటిష్టత కోరికు తుది శ్వాస వరకు మీరు చూపిన పోరాట పటిమ రాబోయే తరాలకు దిక్సూచి,మీ మరణంతో కమ్యూనిస్ట్ పార్టీ ఒక ధ్రువతారను కోల్పోయన వారి ఆశయ సాధనకై ప్రతి కమ్యూనిస్ట్ పాటుపడాలని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయి చరణ్, ఎస్.కె ఇమామ్ అలీ, మడత నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి ఉపాధ్యాలు కృషి చేయాలి.

### ౦ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డైట్ మెనూను పక్కాగా అమలు చేయాలి

**౦ప్రభుత్వ వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీ.**

మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 23/అక్షరం న్యూస్ :– కలెక్టర్ శనివారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ ఫార్మసీ కాలేజ్ అనంతరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహబూబాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, కేసముద్రం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన బాలికల జూనియర్ కాలేజ్, జిల్లా పరిషత్ హై స్కూల్ కల్వలను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి నూతన టెక్నాలజీ ఉపయోగించి,సబ్జెక్టుల వారీగా విద్యా బోధనలు అందించుటకుఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని,ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు,జిల్లా కలెక్టర్,సమాజంలో అత్యంత గౌరవ ప్రదమైన వృత్తి, ఉపాధ్యాయ వృత్తి అని,ప్రతి ఒక్కరు విద్యాసంస్థల నుండి భావి భారత పౌరులుగా బయటకి వస్తారని,అందులో కీలకపాత్ర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉంటుందని అన్నారు,ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ద్వారా అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, విద్యాసంస్థలలో పిల్లలకు రుచికరమైన ఆహారం అందుతుందని, తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉండి చదువులపై దృష్టి పెట్టడం జరుగుతుందని మంచి ఉద్దేశంతో ఈ పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ తరగతులను ప్రభుత్వం కల్పించినందున ఉపాధ్యాయులు ఈ సాధనాల ద్వారా పిల్లల మేధస్సును వెలికి తీసి వారిని ప్రతి సబ్జెక్టు వారీగా సామర్థ్యాలను గుర్తించాలన్నారు.మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలని,విద్యా సంస్థలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పిల్లలకు షెడ్యూలు ప్రకారం







వైద్య పరీక్షలు నిర్వహించాలని, మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా వారు డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, మరుగుదొడ్లు,తరగతి గదులు, స్టోర్ రూమ్ తదితర ప్రదేశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు.మండలాల ప్రత్యేక అధికారులు ప్రస్తుతం జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమం తో పాటు అన్ని వసతి గృహాలను సందర్శించాలని సూచించారు.ఈ పర్యటనలో కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంట సంబంధిత సిబ్బంది ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాలపై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు

### ...జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్ –ఆసక్తి గల నిరుద్యోగులు ఆగస్టు 26 అవగాహన సదస్సు సద్వినియోగం చేసుకోవాలి

### లిలిటామ్ కామ్ ఉపాధి అవకాశాల పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా పరిశ్రమల అధికారి

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 23 అక్షరం న్యూస్**

ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని లిజిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (%టూవీజూవీ%) ద్వారా రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ, ప్లేస్‌మెంట్ వంటి సదుపాయాలు అందిస్తోందని తెలిపారు.జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (?14%–%16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( ?32.76%–% 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్‌స్ట్రక్షన్ వర్కర్: (?19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ %–% ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( ?6%–%10 లక్షలు వార్షిక ప్యాకేజ్)గ్రీస్ %–% హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (?12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఆగస్టు 26న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు టామ్‌కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గది నం. 231 ఆగస్టు 26 వరకు సంప్రదించాలని జిల్లా పరిశ్రమల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు .

## ఆగస్టు 29న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

### ... జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు –23 అక్షరం న్యూస్**

ఆగస్టు 29న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి లో ఖాళీగా ఉన్న 2 సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ (1 గైనకాలజిస్ట్, 1 ఆర్థోపెడిక్స్) మంథని సామాజిక ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 1 గైనకాలజిస్ట్ పోస్టు, సుల్తానాబాద్ లో ఖాళీగా ఉన్న 1 పిడియాట్రీషియన్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు ఆగస్టు 29న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999, 9491481481 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అతనిచ్చే ఛాయలో రంగు రుచి చిక్కదనం అందుకే అంత క్రేజ్ రబ్బాని టీ స్టాల్



**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 23 (అక్షరం న్యూస్)**

ఆ గ్రామానికి వెళితే అతని దగ్గర టీ తాగనిదే మనసు ఒప్పది ఎన్ని వర్షాలు కొట్టిన ఎంత చలి పెట్టిన ఎంత ఎండ కొట్టిన అతని టీ కి తగ్గని ఆదరణ అందుకే రబ్బాని టి అంటే అంత క్రేజ్ అతనిచ్చే టీలు రంగు రుచి చిక్కదనం ఉంటుందని అంటున్న టి ప్రేమికులు స్థానిక వివరాలకు వెళ్తే ఓదెల మండలం పొత్కపల్లి గ్రామం లోని రబ్బన్ టీ స్టాల్ ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. గ్రామంలోనే కాదు, పరిసర ప్రాంతాల్లో కూడా ఈ చాయ్ రుచి అందరిని ఆకట్టుకుంటోంది.యజమాని రబ్బన్ మాట్లాడుతూ,, దాదాపు 40 ఏళ్లుగా బొగ్గుల పొయ్యిపైనే చాయ్ అమ్ముతూ నా కుటుంబాన్ని పోషించుకుంటున్నానని బొగ్గుల. పొయ్యిపై చుక్క నీరు కూడా పడనీయకుండా జాగ్రత్తగా చాయ్ చేస్తాను. అందుకే నా టీకి ప్రత్యేక రుచి వస్తుంది. ఇది తాగేందుకు ప్రజలు అధిక సంఖ్యలో వస్తారని తెలిపారు. రూ.10కే అద్భుతమైన చాయ్ ప్రస్తుత కాలంలో టీ ధరలు పెరిగినప్పటికీ, రబ్బన్ మాత్రం రూ.10కే రుచికరమైన టి. ని అందిస్తూ వినియోగదారుల ఆదరణ పొందుతున్నాడు. రుచికి మోజుపడి ప్రతిరోజూ కస్టమర్లు ఎక్కువ సంఖ్యలో చేరుతున్నారు. జీవనాధారం చాయ్ రబ్బన్ ఈ వృత్తి ద్వారా తమ ఇంటి సభ్యులకు జీవనాధారం లభిస్తోంది. కస్టమర్లు సంతోషంగా మా చాయ్ తాగి ప్రశంసించడం నా గర్వకారణం. ఇదే నాకు నిజమైన బలం అని అన్నారు. ప్రజల అభిప్రాయం.. స్థానికులు మాట్లాడుతూ,, బొగ్గుల పొయ్యిపై రబ్బన్ చేసే చాయ్ రంగు రుచి చిక్కదనం మరెక్కడా దొరకదు. ప్రతిరోజూ ఆయన టీ స్టాల్ వెళ్లి టి తాగడం అలవాటుగా మారింది అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## ఘనంగా అంతర్గాం మండలం జామ మస్జిద్‌లో ఇమామ్ అహ్మద్ రజా ఉర్సు ఉత్సవాలు

### - నిర్వహించిన గరీబ్ నవాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు!



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలం జామ మస్జిద్ లో గరీబ్ నవాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 22 ఆగస్టు శుక్రవారం రోజున ఇమామ్ అహ్మద్ రజా 107 వ వర్ధంతి ఉర్సు పండగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గరీబ్ నవాజ్ ట్రస్ట్ అధ్యక్షుడు, ఇమామ్ అహ్మద్ రజా చేసిన సేవల గురించి ప్రజలకు తెలియజేశారు. జామ మస్జిద్ లో నిర్వహించిన కార్యక్రమంలో, గోలివాడ,పొట్యాల్ 3 మసీద్ లకు సంబంధించిన ముస్లిం సోదరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు, మరియు రొంపి కుంట,కన్నాల,ఎన్ టి పి సి, గోదావరిఖని సంబంధించిన వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న సోదరులకు అన్నదానం కార్యక్రమం జరిగింది.

## పర్యావరణ పరిరక్షణ -గో గ్రీన్ కార్యక్రమం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని కృష్ణవేణి విద్యాసంస్థలలో శనివారం గో గ్రీన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ సతీమణి మనాలి ఠాకూర్ పాల్గొని మొక్కలు అందజేశారు. అనంతరం పచ్చదనం ప్రాముఖ్యతపై సందేశం ఇచ్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు, పచ్చని ప్రకృతి కోసం కృషి చేస్తున్న కృష్ణవేణి పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.కార్యక్రమంలో భాగంగా మంజుల శ్రీనివాస్ రెడ్డి "గ్రీన్ ఇండియా – క్లీన్ ఇండియా", "ఏక్ పేడ్ ఏక్ జీవన్", "పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" అనే నినాదాలతో ర్యాలీ ప్రారంభించి ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఒక చెట్టు నాటటం అంటే ఒక ప్రాణాన్ని రక్షించటమేనని, చిన్నప్పటి నుంచే పిల్లల్లో పర్యావరణంపై చైతన్యం పెంపొందితే దేశం పచ్చగా, పరిశుభ్రంగా మారుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని గ్రీన్ ఇండియా లక్ష్య సాధనకు తమ వంతు కృషి చేస్తామని సంకల్పించారు.

## 13 సార్లు సమ్మె చేసిన... 25 కోట్ల మంది సమ్మెలో

# పాల్గొన్న కేంద్ర ప్రభుత్వంలో స్పందన లేదు...

### ప్రైవేటీకరణ కనుకూలమైన బీజేపీ ప్రభుత్వ విధానాలను ఖండించాలి

### .... ఫెడరేషన్ సమావేశంలో ఎన్బిసి మెంబర్ బాబర్ సలీం పాషా





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

దేశవ్యాప్తంగా ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కార్మికుల హక్కుల కోసం సవరించిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని 25 కోట్ల మంది కార్మికుల సమ్మెలో పాల్గొన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి స్పందన లేదని ఐఎన్టీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ టి పి సి సెంట్రల్ ఎన్బిసి మెంబర్ బాబర్ సలీం పాషా అన్నారు. శనివారం ఎన్టిపిసి జ్యోతి నగర్ టౌన్షిప్ లోని జ్యోతి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఐఎన్టీయూసీ 8వ జాతీయ ఫెడరేషన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎన్టిపిసి ప్లాంట్ల నుంచి హాజరైన కార్మిక నేతలు కార్మికులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మికుల అంటే చిన్న చూపు చూస్తున్నదని, కార్మికులు తమ హక్కుల కోసం పోరాడితే కనీసం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. గత 11 సంవత్సరాల్లో 13 సార్లు దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఏనాడో చర్చలకు పిలవలేదని దీంతో కార్మికులంటే బీజేపీ ప్రభుత్వానికి ఎలాంటి అభిప్రాయం ఉందో కార్మికులు గుర్తించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుకూలమైన బిఎంఎస్ ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తున్నదని ఆయన విమర్శించారు. కార్మికులంతా సమ్మెలో పాల్గొంటే బిఎంఎస్ సమ్మెలో పాల్గొనలేదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ రంగ సంస్థలు ప్రభుత్వ పాలసీలను అమలు చేస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. ఎన్టిపిసి లో రిక్రూట్మెంట్ ఆగిపోయిందని, కేవలం అధికారుల రిక్రూట్మెంట్ జరుగుతున్నదని అన్నారు. చదువుకున్న లక్షలాదిమంది యువతీ యువకులు ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారని, ప్రతి ఏటా వందలాది మంది ఉద్యోగులు రిటైర్ అవుతున్న వారి స్థానంలో భర్తీ చేయడం లేదని అన్నారు. తక్షణమే రెండు వేల మంది కార్మికులను రిక్రూట్ చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భూ నిర్వాసితుల ఉపాధి కల్పించాలని అన్నారు థర్మల్ విద్యుత్తు ప్లాంట్లలో ఇటీవల




వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఇచ్చి ఎఫ్ జి డి ప్లాంట్లను ఏర్పాటు చేసిందని, అదే ప్రభుత్వం ఐదేళ్ల తర్వాత మళ్లీ విరమించుకున్నదని అన్నారు. ఇప్పుడు ఎందుకు విరమించుకున్నదో తెలియజేయాలని విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బూడిద నుంచి వచ్చే ప్రొడక్ట్స్ ను అమ్మడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవచ్చని అన్నారు దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులకు ఉన్న పెండింగ్ డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. జాతీయ ద్వైపాక్షి కమిటీ సమావేశాలు నిరంతరం జరపడం లేదని, దీంతో యజమాన్యం యూనియన్లను అవమానించినట్టేనని అన్నారు. తక్షణమే గతంలో వలె ఎన్బీసీ సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి రామగుండం మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణయ్య అధ్యక్షత వహించగా అడిషనల్ ఎన్బిసి మెంబర్ చంద్ర వంశీ, ఫెడరేషన్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ ధర్మేంద్ర ప్రధాన్ గుర్తింపు యూనియన్ కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ ఎన్ టి పి సి రామగుండం అధికారుల సంఘం అధ్యక్షుడు మహేందర్ ప్రధాన కార్యదర్శి నవనీత్ రాథోడ్ ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు భూముల చందర్ మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాత ప్రసంగించారు. తొలుత సమావేశానికి ముందు బాబర్ సలీం బాషా సమావేశ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఫెడరేషన్ మీటింగ్ ప్రారంభించారు. ఎన్టిపిసి గీత ఆలపించారు. వివిధ ప్లాంట్ల నుంచి వచ్చిన నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ నేతలు గోపాలరావు బొద్దున రాజేశం సమ్మిరెడ్డి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమహాదేవ స్వామి ఆలయంలో, ప్రత్యేక పూజలు అన్నప్రసాద వితరణ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్)ఆగస్టు 23:**

పవిత్ర శ్రావణ మాసం ముగింపు ఆమావాస్య సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీమహాదేవ స్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీ నివాస్ రెడ్డితో పాటు ఎస్ఐ డి.నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూవులకు శ్రావణ మాసం అతి పవిత్రమైనదని, శ్రావణ మాసంలో భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయాలలో ప్రత్యేక పూజలు, అర్చనలు చేయడం ఆనవాయితీ అని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్దఉపేందర్-రేణుక దంపతులు, లగిశెట్టి లింగయ్య, విజయ్ భాస్కర్ రెడ్డి, గందె శ్రావణ్ కుమార్, మంజుల, మాళ్ల యాకయ్య, శ్రీనివాస్. ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస శర్మ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి

### అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 23:**

వర్షాకాలం సీజన్ లో అంటు వ్యాధులు ప్రబలకుండ వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మండలంలోని ఖిలాషాపూర్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండ వైద్య సిబ్బంది. అప్రమత్తంగా ఉండాలని, పిహెచ్సీలో సాధారణ ప్రసవాలు పెంచడానికి కృషి చేయాలని వైద్య సిబ్బందికి సూచిం చారు. విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని, తాగు నీటి సమస్య పరిష్కారం కోసం బోరు మరమ్మతులు చేపట్టాలని అవసరమైతే కొత్త బోరు ఏర్పాటు చేయాలని, మరగుదొడ్లకు మరమ్మతులు చేపట్టాలని. అలాగే క్రీడా మైదానం,కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు, ప్రీప్రెమరీ స్కూల్లో పిల్లలకు ఆకర్షణీయంగా కనిపించేటట్టు పాఠశాల గోడలపై అందమైన బొమ్మల పెయింటింగ్ వేయించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో పిహెచ్ సి వైద్యాధికారి స్రవంతి సిహెచ్ ఓ రామ్ కిషన్, ఎంపిడివో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి బాలకిషన్, విష్ణువర్ధన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్, ఎడి మూర్తి, సిఎంవో నాగరాజు, ఎంఇవో రఘునందన్ రెడ్డి, ప్రధానోధ్యాయుడు భారత రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ నాయకులకు మాజీ ఉద్యోగుల సంఘం రేవా సన్మానం




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండం జ్యోతి నగర్ టౌన్షిప్ లోని జ్యోతి ఫంక్షన్ హాల్ లో శనివారం ప్రారంభమైన ఎనిమిదవ ఐఎన్టీయూసీ జాతీయ ఫెడరేషన్ సమావేశంలో రామగుండం ఎన్టిపిసి మాజీ ఉద్యోగుల సంఘం రేవా నాయకులు హాజరైన ముఖ్య అతిథులను సన్మానించారు. రేవా అధ్యక్షులు ఆకుల రామ కిషన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన సెంట్రల్ ఎన్బీసీ మెంబర్ బాబర్ సలీం పాషా అడిషనల్ ఎన్బిసి మెంబర్ చంద్రవంశిని శాలువాలతో సత్కరించారు. పూల బొకే అందించి అభినందించారు. ఈ సందర్భంగా రామ కిషన్ మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి నేతృత్వంలో గత 50 సంవత్సరాలుగా ఎన్టిపిసి కార్మికులు అనేక హక్కులు సాధించారని అన్నారు. ఎన్టిపిసి కార్మికులు ఐక్యంగా ఉండి యూనియన్లకు అండగా నిలవాలని కోరారు. బాబర్ సలీం పాషా నేతృత్వంలో రామగుండం ఎన్టిపిసి లోనే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న ఎన్టిపిసి లో కార్మికులు అనేక హక్కులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేవా నాయకులు ఎస్ ముత్యాలు మంగళపల్లి రామనారాయణ శ్రీపతిరావు డాక్టర్ దుర్గం నరసయ్య డైలీ వెంకటేశ్వర్లు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి నియోజకవర్గం లో జనహిత పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలించిన కన్వీనర్ మక్కాన్సింగ్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

జరగనున్న తెలంగాణ పీసీసీ ఆధ్వర్యంలో జనహిత పాదయాత్రకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ చొప్పదండి శాసనసభ్యులు గౌరవ మేడిపల్లి సత్యం తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నియోజకవర్గాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు విశేషంగా పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఈ జనహిత పాదయాత్ర ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడమే కాకుండా, రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యమని తెలిపారు.చొప్పదండి నియోజకవర్గంలో పాదయాత్ర విజయవంతం కావడానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజనులు, మహిళా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 23 (అక్షరం న్యూస్ )**
ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ మల్లికార్జున దేవస్థానం చైర్మన్‌గా నూతనంగా ఎన్నుకోబడిన చీకట్ల మొండయ్య ని డైరెక్టర్లు కట్కూరి సమ్మిరెడ్డి, ఇరవేణి రవి, పద్మశాలి సంఘం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, మొండయ్య ఎన్నిక స్థానిక పద్మశాలి కుల బాంధవులకే కాక మండల ప్రజలకు గర్వకారణమని, చుట్టుపక్క ఉన్న ఆలయ చుట్టుపక్కల ఉన్న దేవాలయం భూములు కబ్జా కోరుల శర నుండి కాపాడి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తారనే విశ్వాసం ఉంద ని అన్నారు . ఈ సందర్భంగా మొండయ్య మాట్లాడుతూ,, తాను చేపట్టిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి, ఆలయం అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం కృషి చేస్తానని తెలిపారు. ఆలయం అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటించి, భక్తుల నుండి వచ్చే సూచనలను గౌరవిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు డబ్బేట మల్లేశం, యువజన సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాస్, గుడ్ల సదానందం, మామిడాల రవీందర్, దెబ్బట కుమార్, బూర రవీందర్, మామిడాల కేదారి, ఇరుకుల్ల వీరేశం మరియు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం మున్సిపల్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా దాడి శ్రీనివాస్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా ఈసారి ఎన్టిపిసి కి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ దాడి శ్రీనివాస్ ఎంపికయ్యారు. ప్రతి ఏటా గణేష్ ఉత్సవ సమితికి విశ్వహిందూ పరిషత్ కొత్త కమిటీ వేస్తుంది. ఈసారి ఈ కమిటీలో ఎన్టిపిసికి చెందిన దాడి శ్రీనివాసులు అధ్యక్షుడిగా నియమించి ప్రధాన కార్యదర్శిగా ములుకుంట్ల శ్రీనివాస్ కోశాధికారిగా నేరేడు కొమ్మ వెంకటస్వామి నియమించారు. ఈ కమిటీ రామగుండం నగరపాలక సంస్థలో వినాయక నిమజ్జనం జరిగే వరకు ఉంటుంది. వినాయక మండపంలో నెంబర్లు కేటాయించడంతోపాటు అన్ని విషయాలను సహకరిస్తుంది. కాగా ఇలాంటి ప్రధాన బాధ్యతను అప్పగించడం పట్ల శ్రీనివాస్ రామగుండం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతిభ పాటన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యోదయ విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ ఏ బూసి ఆర్యన్ కౌశిక్**




**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 23/అక్షరం న్యూస్:**
జమ్మికుంట మండలంలోని విద్యాదయ పాఠశాల విద్యార్థులు ఈనాడు పత్రికా చంద్రాయన్ టు ఏ ఐ, సైన్స్, టెక్నాలజీ పైన విద్యార్థులకు ప్రతిభా పాటన పోటీలు నిర్వహించగా అందులో పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది తరగతుల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులు గెలుచుకున్నందుకు గాను పాఠశాల కరస్పాండెంట్ ఏ బూసి ఆర్యన్ కౌశిక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రతిగా కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మండల అధ్యక్షు డిగా వెల్లుట్ల సంతోష్ కుమార్ నియామకం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 23/అక్షరం న్యూస్:
హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎ ల్లారెడ్డి మండల అధ్యక్షుడిగావెల్లుట్ల సంతో ష్ కుమార్ నియమితులయ్యారు శనివా రం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆడిటో రియంలో జరిగిన సమావేశంలో తెలంగాణ స్టేట్ ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కీలక నిర్ణ యాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రెసిడెంట్ న వోదయ సిద్దు స్టేట్ ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరయ్యారుమానవ హక్కు ల పరిరక్షణలో ఆయన చూపుతున్న కృషి సామాజిక సేవ పట్ల ఆయనకున్న అంకిత భావాన్ని గుర్తించి ఈ బాధ్యతలను అప్ప గించారు ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్లు మే ధావులు విద్యావేత్తలు తెలంగాణ జిల్లాల అధ్యక్షులు సెక్రటరీలు హాజరయ్యారు మా నవ హక్కులపరిరక్షణలోసమానత్వం న్యా యంసామాజిక నిబద్ధతతో కృషి చేస్తానని వెల్లుట్ల సంతోష్ కుమార్ తన సందేశంలో తెలిపారు

## పద్మశాలి ముద్దుబిడ్డ ఫోటోగ్రాఫర్

# వీరేశంకు ఘన సన్మానం



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 23(అక్షరం న్యూస్)**
ఫోటోగ్రఫీలో రాష్ట్ర అవార్డు ఇరుకుల్ల వీరేశానికి ఘన సన్మానం(ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఫోటో కాంపిటీషన్లో ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ప్రతిభావంతుడు మాస్టర్ ఫోటో స్టూడియో అధినేత ఇరుకుల్ల వీరేశం అవార్డు అందుకోవడం గర్వకారణమని పోత్కపల్లి పద్మశాలి సంఘంసభ్యులు సంతోష్ సం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పోత్కపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఇరుకుల్ల వీరేశంకి ఘన సన్మానం నిర్వహించారు.పద్మశాలి సంఘం అధ్యక్షులు దెబ్బట మల్లేశం మాట్లాడుతూ,,
“ఫోటోగ్రఫీ కళలో మన ప్రాంతానికి ఇరుకుల్ల వీరేశం పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారు. ఆయన సాధించిన విజయాలు యువతకు ఆదర్శం” అని పేర్కొన్నారు. అవార్డు సాధించిన ఇరుకుల వీరేశం మాట్లాడుతూ,,“నా ప్రతిభను గుర్తించినందుకు, గౌరవించినందుకు పద్మశాలి కుల బంధువులకు సంఘ సభ్యులకు మరియు మిత్రులందరికీ కృతజ్ఞతలు. ఇకపై ఇంకా మెరుగైన ఫోటోల కోసం కృషి చేస్తాను” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ చీకట్ల మొండయ్య , ధర్మకర్తలు కట్కూరి సమ్మిరెడ్డి, ఇరవేణి రవి పద్మశాలి, సంఘం అధ్యక్షులు డబ్బేట మల్లేశం, గుడ్ల సదానందం, మామిడాల రవీందర్, గుండ్లపల్లి శ్రీనివాస్, దెబ్బట కుమార్, బూర రవీందర్, మామిడాల కేదారి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## దాటితే సూదేస్తా దాటలేను కాలువ ఉంది పశువులకు తప్పని తిప్పలు



**ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 23(అక్షరం న్యూస్)**
ఓదెల మండల కేంద్రంలో ఉన్న పశు వైద్యశాలకు దారి లేక చికిత్స కోసం వివిధ గ్రామాల నుంచి వచ్చిన పశువులు అవస్థలు పడుతున్నాయి అటు దాటితే సూదేశి చికిత్స అందిస్తారని వైద్యులు అంటే చెక్క పై నుండి దాటలేను మధ్యలో కాలు ఉన్నది ప్రమాదంలో పడతాను అని పశువు మొత్తుకున్నట్టు అనిపిస్తుంది అసలే వర్షాకాలం విపరీతమైనటువంటి అంటూ వ్యాధులు వ్యాధులకు చికిత్స చేసుకుందామని పశు వైద్యశాలకు వచ్చిన పశువులు కాల్వ దాటలేక అవస్థలు పడుతున్న వైనం ఏం చేయాలో అర్థం కాక సతమతమవుతున్న రైతులు కాలువలు కట్టారు దాటేందుకు దారి మార్చారు అనే సందంగా ఓదెల గ్రామం తయారైందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సైడ్రైన్ కాలువ నిర్మాణాలు చేసి వాటిపై నుండి దాటేందుకు దారులు మరిచారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సైడ్రాన్ పై నుండి దాటేందుకు చెక్కలు వేసుకొని దాటే ప్రయత్నం చేస్తున్నారని పొరపాటున అది జారిపోయి పడితే మనుషులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని అదేవిధంగా వివిధ వ్యాధులతో వస్తున్న పశువులకు వైద్యం వందక అనేక అవస్థలు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే దీనిపై నడిచేందుకు దారి చేసి పశువులకు సకాలంలో వైద్యం అందించే విధంగా చూడాలని పలువురు రైతులు కోరుతున్నారు

## భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి

**- ఎల్ఎండి సీఐ సదన్ కుమార్**

**- ఎస్సై శ్రీకాంత్ గౌడ్**



**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగస్టు 23 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలకేంద్రంలోని ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ లో ఎస్సై కదిరె శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో వినాయక మండపాల నిర్వాహకులకు గణేష్ ఉత్సవ శాంతి సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో సిఐ గడ్డం సదన్ కుమార్ మాట్లాడుతూ.... నవరాత్రి ఉత్సవాల అనుమతికై పోలీస్ శాఖ ప్రత్యేక పోర్టల్ లో ఆన్ లైన్ ద్వారా మండప వివరాలు నమోదు చేసుకుని, విద్యుత్ శాఖ అనుమతితో మండపాలకు విద్యుత్ కనెక్షన్ తీసుకుని అగ్ని ప్రమాదాల దృష్ట్యా మండపాల వద్ద నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలన్నారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా మండపాల వద్ద చిన్న స్పీకర్లనే ఏర్పాటు చేసి రాత్రి పదిగంటల వరకే వినియోగిస్తూ ప్రతి మండపం వద్ద కనీసం రెండు నిఘా నేత్రాలను తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు.ప్రత్యేక దుస్తులు ధరించి చప్పట్లు, కోలాటం, భజనలతో సాంప్రదాయ పద్ధతిలో నిమర్జనాన్ని నిర్వహించే వారికి పోలీస్ శాఖ నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నగదు బహుమతిని ఏర్పాటు చేశామని, శోభాయాత్రను మధ్యాహ్నం నుండే ప్రారంభించి సమాయానికి నిమర్జనం పూర్తి చేసి పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, వినాయక మండపాల నిర్వాహకులు, యువకులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై రైతులకు వ్యవసాయ పనిముట్లు మంజూరు

**రైతులు సద్వినియోగం చేసుకోవాలి.**

**మండల వ్యవసాయ అధికారి. ముప్పిడి సూర్యనారాయణ**



**కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 23/అక్షరం న్యూస్:**
రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు మంజూరు అయ్యాయని ఈ యొక్క అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముప్పిడి సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సూర్యనారాయణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ మహిళ చిన్న సన్నకారు రైతులకు 50 శాతం ఐదు ఎకరాల పైన భూమి కలిగిన రైతులకు 40% రాయితీతో సబ్సిడీతో వ్యవసాయానికి ఉపయోగపడే పరికరాలు బ్యాటరీ చేతి పంపులు 140, తైవాన్ స్ప్రేర్స్37, రోటవేటర్స్11, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ ఒకటి, కల్టివేటర్స్, పవర్ టిల్లర్, విష్ కట్టర్, రైతులకు అందివ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తులకు సెప్టెంబర్ 5వ తేదీన చివరి తేదీ అని తెలిపారు. సబ్సిడీలో వ్యవసాయ పనిముట్లను తీసుకునే రైతులు అప్లికేషన్ ఫారం, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్, మండల కార్యాలయంలో ఇవ్వాలని, లబ్ధిదారులు ఎంపిక చేయబడిన తర్వాత పరికరం సరఫరా చేసే కంపెనీ పేరు మీద డిడి తీయవలసి ఉంటుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావనంలో జరుపుకోవాలని

**జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్**

**జమ్మికుంట పట్టణంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్, సాట్ టీం ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్**



**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 23/అక్షరం న్యూస్:**
జమ్మికుంట పట్టణంలో పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్, సాట్ టీం, స్థానిక పోలీసులు పట్టణంలో కవాతు (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ మాట్లాడుతూ ఈనెల 27న ప్రారంభమయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాలను, దుర్గ మాత ఉత్సవాల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పట్టణంలో కవాతు నిర్వహించినట్లు సిఐ తెలిపారు.





# బిజినెస్




## పన్ను చెల్లింపుదార్లకు అలర్ట్..
## ఎల్‌టీసీజీ రూ.1.25 లక్షల లోపు ఉంటే

మీరు పన్ను చెల్లిస్తుంటారా? షేర్లు అమ్మితే లాభాలు వచ్చాయా? అయితే, మీకో గుడ్ న్యూస్! రూ. 1.25 లక్షల లోపు లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ (ఎల్‌టీసీజీ.. షేర్లు, వంటివి విక్రయించగా వచ్చిన లాభం) ఉన్న వారు ఇకపై ఐటీఆర్-1 (సహజ్) లేదా ఐటీఆర్-4 (సుగమ్) ద్వారా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు దాఖలు చేయొచ్చని సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ) తాజాగా వెల్లడించింది. ఇప్పటివరకూ ఎల్‌టీజీసీ ఎంత స్వల్పంగా ఉన్నా పన్నుచెల్లింపుదార్లు సంక్లిష్టమైన ఐటీఆర్-2 ద్వారా రిటర్నులు దాఖలు చేయాల్సి వచ్చేది. దీంతో, చిన్న మదుపర్లు, జీతాలు పొందే ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇక వార్షిక ఆదాయం 50 లక్షల లోపు ఉన్నవారికి మాత్రమే ఈ మినహాయింపు వర్తిస్తుందని సీబీడీటీ పేర్కొంది. సెక్షన్ 112ఏ పరిధిలోని ఎల్‌టీసీజీ అంటే.. ఈక్విటీ షేర్లు, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్, బిజినెస్ ట్రస్ట్ యూనిట్స్, ఇతరత్రా విక్రయాలపై వచ్చిన లాభాలకే ఇది వర్తిస్తుందని వెల్లడించింది. సీబీడీటీ ప్రకటన ప్రకారం, ఎల్‌టీసీజీ రూ. 1.25 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఎప్పటిలాగే ఐటీఆర్-2 లేదా ఐటీఆర్-3 రిటర్నులు దాఖలు చేయాల్సి ఉంటుంది. స్వల్పకాలిక క్యాపిటల్ గెయిన్స్, స్థిరాస్థుల అమ్మకం ద్వారా లాభాలు, గతేదాడి నష్టాలను క్యారీ ఫార్వర్డ్ చేసిన సందర్భాల్లోనూ యథాప్రకారం మునుపటి పద్ధతిలోనే ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ నిర్ణయంతో చిన్న మదుపర్లు, ఉద్యోగులకు మేలు చేకూరనుంది. ఐటీఆర్ ఫైలింగ్ సులభతరం కానుంది.



## దిగొచ్చిన పసిడి..

బంగారం.. భారతీయ సంప్రదాయంలో ఒక భాగం. పండగలు, పెళ్లిళ్లకు ఎంతో కొంత పసిడి కొనుగోలు చేయడం మనోళ్ల ఆనవాయితీ. ఒక దశలో భారీగా పెరిగి ఒక లక్ష రూపాయలకు దగ్గరలో చేరుకున్న పసిడి ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. గురువారం ఒక్క రోజు తులం బంగారం రూ. 2,300 తగ్గింది.

బంగారం ధరలు గురువారం భారీగా తగ్గాయి ఒక్క రోజులోనే తులం బంగారం రూ. 2,300 తగ్గింది. మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం రూ. 95,700 ఉండగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 87,750గా ఉంది. ఇక కిలో వెండి దర రూ. 99,900 పలుకుతోంది. బంగారం ధరలు ఒక దశలో భారీగా పెరిగి ఒక లక్ష రూపాయలకు దగ్గరలో చేరుకుంది. అక్కడ నుంచి తగ్గుముఖం పట్టింది. బంగారం ధరలు తగ్గడానికి ప్రధానంగా అంతర్జాతీయంగా ఉన్నటువంటి పరిస్థితులు కారణంగా చెప్పవచ్చు. దీనికి తోడు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసినటువంటి ప్రకటన కారణంగా స్టాక్ మార్కెట్స్ పాజిటివ్‌గా స్పందిస్తున్నాయి. చైనాతో వాణిజ్య చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని ఇటీవల డోనాల్డ్ ట్రంప్ ప్రకటన చేసిన విషయం తెలిసిందే. అలాగే ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కారణంగా బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితులు ఇలాగే కొనసాగినట్లయితే బంగారం ధరలు భారీగా తగ్గే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. డాలర్ విలువ పెరిగే కొద్దీ బంగారం ధర భారీగా తగ్గుతుందని కూడా సూచన చేస్తున్నారు. కొనుగోళ్లలో అదే జోరు...కాగా అక్షయ తృతీయ రోజున పసిడికి డిమాండ్ తగ్గలేదు. బుధవారం (ఏప్రిల్ 30) బంగారం కొనుగోళ్లు భారీగానే జరిగాయి. అక్షయ తృతీయ రోజున బంగారం కొనుగోలు చేస్తే మంచి జరుగుతుందని భావిస్తారు. అందుకే మార్కెట్లో అధిక ధరలు ఉన్నప్పటికీ కొనుగోళ్లు ఏ మాత్రం తగ్గలేదు. గత ఏడాది కాలంలో బంగారం ధరలు వేగంగా పెరుగుతూ ప్రస్తుతం తులం బంగారం రూ.లక్షకు చేరువలో ఉంది. అయినప్పటికీ, ఈ అక్షయ తృతీయ నాడు బంగారం, వెండి కొనుగోళు చురుగ్గానే సాగాయని ఆభరణాల వర్తకులు చెబుతున్నారు. విక్రయాల పరిమాణం మాత్రం గత ఏడాదిలాగే 20 టన్నుల స్థాయిలో ఉండవచ్చని అసోసియేషన్ చైర్మన్ రాజేశ్ రోక్డే అన్నారు. బంగారం స్వచ్ఛమైనదా కాదా, ఇలా చెక్ చేయండి.. బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) హాల్ మార్కులను ఇస్తుంది. 24 క్యారెట్ల బంగారం 99.9 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో రాగి, వెండి, జింక్ వంటి 9% ఇతర లోహాలను కలిపి ఆభరణాలు తయారు చేస్తారు. 22 క్యారెట్ల బంగారం 0.916 స్వచ్ఛతను కలిగి ఉండాలి (22/24 = 0.916). 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. 24 క్యారెట్ల బంగారంలో ఎలాంటి కల్తీ ఉండదు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## బాధ్యతల్లో బందీ!



కార్పొరేట్ సంస్థల విజయాల్లో మహిళా నాయకులు కీలకపాత్ర పోషిస్తున్నారు. అదే సమయంలో.. వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మాత్రం వెనకబడి పోతున్నారు. నాయకత్వ బాధ్యతల్లో ఉన్న మహిళలు.. ఆ విధుల్లో బందీలుగా మారుతున్నారు. అనేక మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ఈ విషయాలను పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సంస్థల అభివృద్ధి కోసం కృషిచేస్తున్నవారి శ్రేయస్సును కార్పొరేట్ సంస్థలు గాలికి వదిలేస్తున్నాయని విమర్శిస్తున్నాయి.

కార్పొరేట్ సంస్థలను విజయతీరాలకు చేర్చాలంటే ఎన్నో అడ్డంకులను అధిగమించాలి. మరెన్నో సవాళ్లను ఎదుర్కోవాలి. ఈక్రమంలో నాయకత్వ స్థానాల్లో కీలకంగా ఉన్న మహిళలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారట. ఈ సమస్య కంటికి కనిపించకుండా.. చాపకింది నీరులా విస్తరిస్తున్నదట. ఫలితంగా, లేడీబాస్‌లు ఎక్కువగా బర్న్ అవుట్ అవుతున్నారు. ఈ సంక్షోభం.. భవిష్యత్తులో తీవ్రమైన దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం ఉన్నదని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం.. మహిళలు ద్విపాత్రాభినయం చేయడమేనని చెబుతున్నారు. నాయకత్వ స్థానాల్లో ఉన్న మహిళలు.. వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడంతోపాటు ఊపిరి సలపని పనులతో సతమతం అవుతుంటారు. అదే సమయంలో ఇంటి బాధ్యతలను కూడా నిర్వహిస్తుంటారు. ఇక పురుషులతో పోలిస్తే.. మహిళా నాయకులపైనే అధిక అంచనాలు ఉంటున్నాయి. ఈ కారణం కూడా వారిపై ఒత్తిడిని పెంచుతున్నదని ప్రముఖ కన్సల్టింగ్ సంస్థలు నిర్వహించిన అధ్యయనాల్లో తేల్చాయి. ఉన్నత స్థానాల్లో ఉండే పురుషుల్లో 31శాతం మంది మెంటల్లీ బర్న్ అవుట్ అవుతుండగా.. మహిళల వాటా 43 శాతం ఉన్నదని వెల్లడిస్తున్నాయి. పెద్దస్థాయిలో పని ఒత్తిడిని ఎదుర్కొంటున్న మహిళల్లో హృద్రోగాలు వచ్చే అవకాశం 50% ఎక్కువగా ఉన్నదని తేలింది. ఆందోళన, నిరాశలో కూరుకుపోయే ప్రమాదం పురుషులతో పోలిస్తే.. 1.6 రెట్లు ఎక్కువట. అధిక ఒత్తిడితో పనిచేసే మహిళల్లో నిద్రలేమి, జీవక్రియలు మందగించడం, రోగ నిరోధక వ్యవస్థ పనితీరు కూడా తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది. బర్న్ అవుట్స్.. రక్తపోటు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ కూడా హెచ్చరిస్తున్నది. అయితే.. మహిళా నాయకుల్లో ఈ వర్క్ ఓవర్‌లోడ్, బర్న్ అవుట్‌ను పరిష్కరించడం కేవలం వ్యక్తిగత బాధ్యత కాదనీ, నేరుగా ఎదుర్కోవాల్సిన సంస్థాగత సవాలు అని అంటున్నారు మానసిక నిపుణులు. కార్పొరేట్ కంపెనీలు తమ మహిళా నాయకుల ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి విశ్వసనీయ వ్యూహాలను అభివృద్ధి చేయాలని సూచిస్తున్నారు. సౌకర్యవంతమైన పని వసతులు, మానసిక ఆరోగ్య వనరులు, నిర్మాణాత్మక మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహించాలని చెబుతున్నారు. చివరగా.. వ్యాపారంలో విజయం సాధించాలంటే.. దానికి నాయకత్వం వహించేవారి ఆరోగ్యంపైనా శ్రద్ధ చూపాలి. అందులోనూ మహిళలపై మరింత ఎక్కువ ఫోకస్ పెట్టాలి. వారి ఆరోగ్యం, మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే సంస్థలు.. అగ్రశ్రేణి ప్రతిభను నిలుపుకోవడంతోపాటు మరింత స్థిరమైన అభివృద్ధిని సాధిస్తాయని నిపుణులు చెప్పుకొస్తున్నారు.



## నడకే దివ్యౌషధం

జీవనశైలిలో మార్పులు, శారీరక శ్రమ తగ్గడం వల్ల.. హృద్రోగ బాధితులు పెరుగుతున్నారు. 30 ఏండ్లకే గుండె జబ్బులను స్వాగతిస్తున్నారు. ఇలాంటివారు సరైన జీవనశైలిని పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, నడకను దినచర్యలో భాగం చేసుకుంటే.. హృదయం తేలికపడుతుందని అంటున్నారు. రోజూ కనీసం అరగంట వాకింగ్ చేస్తే.. ఆరోగ్యాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చని చెబుతున్నారు. గుండె జబ్బు వచ్చిందంటే.. వ్యాయామానికి దూరం అవుతుంటారు. కేవలం మందులు, ఆహారంలో జాగ్రత్తలతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అనుకుంటారు. వ్యాయామం చేస్తే గుండెపై భారం పడుతుందనీ, ఇట్టే అలసిపోతామని అనుకుంటారు. కానీ, హృద్రోగులకు నడకకు మించిన వ్యాయామం లేదు. మందులు, ఆహారంతోపాటు రోజూ అరగంట నడక వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. మొదటి ఐదు నిమిషాలు చాలా నెమ్మదిగా నడవాలి. దీంతో వ్యాయాయానికి శరీరం సిద్ధమవుతుంది. నిదానంగా వేగాన్ని పెంచుకుంటూ పోవాలి. మళ్లీ వేగాన్ని నెమ్మదిగా తగ్గించుకుంటూ రావాలి. అలాకాకుండా ఒకేసారి నడక వేగాన్ని తగ్గిస్తే.. తలతిరగడం లాంటి సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది. ఎక్కువ వేగంతో తక్కువ దూరం నడవడం కన్నా.. తక్కువ వేగంతో ఎక్కువ దూరం నడిస్తే మంచి ఫలితం ఉంటుంది. కడుపు నిండా తిన్న తర్వాత వాకింగ్ చేయడం అంతమంచిది కాదు. నడక వల్ల గుండె వేగంతోపాటు శ్వాసరేటు క్రమబద్ధంగా పెరుగుతుంది. రక్తంలో ఆక్సిజన్ స్థాయులూ పెరిగి.. గుండె, ఊపిరితిత్తులు బలోపేతం అవుతాయి. రోజూ అరగంట నడవడం వల్ల రక్తపోటు తగ్గడంతోపాటు, రక్తంలో గ్లూకోజ్ అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కండరాల సామర్థ్యం మెరుగవుతుంది.

## పెసర ఉప్మా బైట్స్

పెసర ఉప్మా బైట్స్ కోసం పెసలు, బియ్యం కలిపి రెండు గంటల పాటు నానబెట్టుకోవాలి. తర్వాత పచ్చిమిరప, అల్లం, జీలకర్ర, కొద్దిగా ఉప్పు వేసి గ్రైండ్ చేసి పక్కకు పెట్టుకోవాలి.

పెసర ఉప్మా బైట్స్



కావలసిన పదార్థాలు

ఉప్మారవ్వ: కప్పు
పెసర్లు: రెండు కప్పు
బియ్యం: అరకప్పు
జీలకర్ర: పావు స్పూను
అల్లం : చిన్న ముక్క
పచ్చిమిరపకాయలు: రెండు
పోపు గింజలు: స్పూను
నూనె: టేబుల్ స్పూను
ఉప్పు: తగినంత

తయారీ విధానం

పెసర ఉప్మా బైట్స్ కోసం పెసలు, బియ్యం కలిపి రెండు గంటల పాటు నానబెట్టుకోవాలి. తర్వాత పచ్చిమిరప, అల్లం, జీలకర్ర, కొద్దిగా ఉప్పు వేసి గ్రైండ్ చేసి పక్కకు పెట్టుకోవాలి. పొయ్యి మీద చిన్న గిన్నె పెట్టి అందులో నూనె వేసి కాగాక పోపు గింజలు వేయాలి. అందులో రెండున్నర కప్పుల నీళ్లు పోసి, ఉప్మాకు తగినంత ఉప్పు వేసి ఉప్మారవ్వ పోసి ఉండలు కట్టకుండా కలపాలి. ఉడికిన తర్వాత దించేయాలి. ఇది కాస్త జారుడుగా ఉంటే మేలు. ఇప్పుడు పొయ్యి మీద పెనం పెట్టి పెసరపిండి అట్టు పోసి, ఉప్మా దాని మీద పల్చగా రాయాలి. తీసిన తర్వాత రోల్‌లాగా గుండ్రంగా చుట్టి, రెండు అంగుళాల ముక్కలుగా కోసి మరోసారి పెనం మీద రెండు వైపులా వేయించాలి. చట్నీతో సర్వ్ చేస్తే టిఫిన్ పెసరట్టు కాస్తా స్నాక్ పెసర ఉప్మా అయిపోతుంది!

## సురవరంకు ఘన నివాళి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 23 ఆగస్టు/ అక్షరం న్యూస్ :

కొత్తగూడెం సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి (83) అనారోగ్యంతో శుక్రవారం హైద్రాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మృతిచెందారు. సుధాకర్ రెడ్డి మృతిపట్ల సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘననివాళులర్పించారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో నాయకులు కార్యకర్తలు సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి అయన కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి రాజకీయ, సామజిక జీవితమంతా ప్రజల సమస్యలకోసం, అసంఘటిత రంగ కార్మికులు,గిరిజనులు, సింగరేణి కార్మికులు, రైతుల హక్కులకోసం అంకితం చేశారని, సమాజంలో అసమానతలపై, దోపిడీ వ్యవస్థలపై అలుపెరగని పోరాటం సాగించారని పేర్కొన్నారు. విద్యార్థి ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించి అంచెలంచెలుగా జాతీయ నాయకుడిగా ఎదిగారని, తొమ్మిదేళ్లపాటు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అయన వామపక్ష ఐక్యతకు కృషిచేశారని, దేశంలో ఆర్థిక అసమానత, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకోసం పోరాటం సాగించారని కొనియాడారు. రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన సురవరం చట్ట సభలో ప్రజల వానిని బలంగా వినిపించి సమస్యల పరిస్కారంలో ప్రముఖపాత్ర పోషించారన్నారు. నిబద్ధత, నిరాడంబర జీవినశైలికి సువరవం ప్రతిరూపమని, అయన పోరాట చరిత్ర నేటితరం యువతకు, వామపక్ష కార్యకర్తలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, అయన ఆశయాల సాధనకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, రమణమూర్తి, గెడ్డాడు నగేష్, భూక్య శ్రీనివాస్, యాంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు

## అమావాస్య అన్నదానం మహాభాగ్యం

- పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 23 ఆగస్టు/ అక్షరం న్యూస్ :

అమావాస్యను పురస్కరించుకొని అన్న సంతర్పణ చేయడం అభినందనీయమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. శనివారం కొత్తగూడెం చిల్డ్రన్స్ పార్క్ వద్ద అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో అన్న సంతర్పణ చేయడానికి ముందుకు వచ్చిన ప్రముఖులకు వారి కుటుంబసభ్యులకు దేవుడి ఆశీస్సులు ఉండాలని, చేస్తున్న ప్రతి పనిలో విజయం చేకూరాలని ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు కొదుమూరి శ్రీనివాసరావు, కంబంపాటి రమేష్, గునపాటి ఆనంద్, జీవీ, వీరభద్రం,అచ్యుతం, ప్రకాశరావు, సుదర్శన్,సురేష్,సుదాకర్,నగేష్, అనంతం, సత్యనారాయణ, ఉమా మహేశ్వరరావు, రమేష్ , జయప్రకాష్, లక్ష్మణ్,కేవి పలువురు పురప్రముఖులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం సివిల్ డిపార్ట్మెంట్ లో ఐఎన్టీయూసీ సమావేశం...

- కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై మాట్లాడిన వైస్ ప్రెసిడెంట్ రజాక్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 23 ఆగస్టు/ అక్షరం న్యూస్ :

కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ లో శనివారం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు వైస్ ప్రెసిడెంట్ రజాక్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఉద్యోగుల పలు సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ కృషి చేస్తుందని తెలియజేశారు. 136 సంవత్సరాల చరిత్ర గల సింగరేణిలో కాంట్రాక్టు ఉద్యోగులకు లాభాల వాటా 5000 ఐదు వేల రూపాయలు ఇప్పించిన ఘనత సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , ఐఎన్టీయూసీ యూనియన్ అని తెలియజేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమానికి ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. కాంట్రాక్టు ఉద్యోగులు ఐఎన్టీయూసీ యూనియన్ కృషినీ గుర్తించి యూనియన్ కు మద్దతుగా ఉండాలని కోరారు. ఏరియాలో ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై జనరల్ మేనేజర్ శాలెం రాజు , ఏ.జీ.ఎం రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలియజేశారు. భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు పలు సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్టీయూసీ యూనియన్ కాంట్రాక్ట్ కార్మికుల పక్షాన ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బొడిగ రాజేశ్వర్ రావు , చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు గౌస్ , సీతారామరాజు , ఫిట్ సెక్రటరీ మల్లికార్జున్ , ఆర్. సి.హెచ్.పి పిట్ సెక్రటరీ శంకర్ బాబు , సిహెచ్.కుమార్ స్వామి , రామవరం ఇన్చార్జ్ బాను కమల్ , టి.వెంకటేశ్వర్లు , అమర్ లాల్మ , బండారి కొమరయ్య , శ్రీపాల్ రెడ్డి , రాజేందర్ , ఐ.శ్రీనివాస్ , దాసరి శ్రీనివాస్ , కోరి, కొలుగురి శ్రీనివాస్ , దులం ప్రవీణ్ మరియు కాంటాక్ట్ కార్మికులు యాకయ్య , శంకర్ , దుర్గ ప్రసాద్ , మిరియాల శ్రీనివాస్ , సంజయ్ , ఇబ్రహీం , విజయ్ , శ్రీనివాస్ , పవన్ , క్రాంతి కుమార్ , జ్యోతి , చిన్ని , ఆదాము , హుస్సేన్ , రాజు, రవి , స్వామి , సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జి కు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/23 ఆగస్టు / అక్షరం న్యూస్: పాల్వంచ మండలం దంతల బోర గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది కాటూరి సంజీవ రావు కుమార్తె కుమారి కాటూరి బిందు తెలంగాణ రాష్ట్ర జుడిషియల్ సర్వీస్ నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలలో విజయం సాధించి హైదరాబాద్ లో జూనియర్ సివిల్ జడ్జిగా నియమితులయిన సందర్భంగా స్వగ్రామం దంతలబోర గ్రామంలో గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా దంతలబోర గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ జలసూత్రం శివరాం ప్రసాద్, అతిథులుగా ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్, వెంకట రాములు, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన వక్తలు గ్రామంలోని యువత కుమారి బిందును ఆదర్శంగా తీసుకుని విద్యాధికులు కావాలని గొప్ప అవకాశాలు అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని అకాంక్షించారు. తమ కుమార్తె బిందు జడ్జిగా ఎంపికయిన సందర్భంగా న్యాయవాది కాటూరి సంజీవ రావు దంపతులు గ్రామంలోని మహిళలకు చీరలు బహుకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కుమారి బిందు భవిష్యత్తులో గ్రామ యువతకు తాను అన్ని రకాల సహాయ సహకారం అందిస్తానని తాను పుట్టి పెరిగిన గ్రామాన్ని మర్చిపోనని చెప్పారు.







# దేశానికి అనేక మంది ప్రజాఉద్యమకారులు అందించిన సురవరం

- విద్యార్థి నాయకుడి నుంచి అఖిలభారత నాయకుదిగా ఎదిగిన సుధాకర్ రెడ్డి
- సురవరం ఆశయాలు, ఆలోచననలు ముందుకుతీసుకెళ్లేందుకు ప్రతినబూనుదాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 23 ఆగస్టు/ అక్షరం న్యూస్ : : పీడిత, తాడిత ప్రజల పక్షాన పోరాడేందుకు అనేక మంది ప్రజా ఉద్యమనాయకులను దేశానికి అందించిన ఉత్తమమైన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని అయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం హైద్రాబాదులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం క్షీణించి మృతిచెందారు. అయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించిన అనంతరం సుధాకర్ రెడ్డి పార్టీకి, ప్రజలకు అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ తెలంగాణ మట్టిలోనుంచి ఉద్భవించి, విద్యార్థి నాయకుడి నుంచి అఖిలభారత నాయకుడిగా ఎదిగి నాయకుడు సుధాకర్ రెడ్డి అని, విద్యార్థి నాయకుడిగా పనిచేస్తూనే అనేక మందిని ప్రగతిశీల సమాజ నిర్మాణానికి పోరాడే నాయకులుగా తీర్చిదిద్దిన నాయకుడు సురవరం అని కొనియాడారు. కమ్యూనిస్టు నాయకుడిగా ప్రజా పోరాటాల్లోనూ, ప్రజల పక్షాన పార్లమెంటులోనూ తన వానిని వినిపించి పరిపూర్ణమైన నాయకుడిగా తన జీవితాన్ని గడిపాడని, కార్మికులు, కర్షకులు, పేదల హక్కుల సాధనకోసం, సంక్షేమం కోసం అయన చేసిన పోరాటాలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఆర్థిక, సామాజిక, అసమానతలు లేని భారతావని నిర్మాణం కమ్యూనిస్టు పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రపంచంలో మార్క్సిజం, కమ్యూనిజం తప్ప మరొక సైద్ధాంతిక సిద్ధాంతేమేది సమాజంలో అంతరాలను తొలగించలేదని నమ్మి, ఆ వాస్తవాన్ని అనేక మందికి నాయకులకు అందించిన నాయకుడు సుధాకరరెడ్డి అని అన్నారు. కుల, మత, విద్వేషం లేని ఐక్య సామాజిక జీవనం గడపాలని కోరుకున్న నిజమైన దేశభక్తికలిగిన నాయకుడు సురవరం అని అన్నారు. అయన భౌతికంగా దూరమైనా అయన ఆలోచనలు, ఆశయాలు, అయన బాటలో నడుస్తూ వాటిని ముందుకు తీసుకెళ్లడమే కమ్యూనిస్టు కార్యకర్తల కర్తవ్యమని అన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని, సమైక్యతను, రాజ్యాంగాన్ని కాపాడే పోరాటాలను ఉదృతం చేయడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. మరణాంతరం కూడా తన శరీరం, తన జీవితం మొత్తం భారతీయ సమాజానికి అందించిన నాయకుడు సుధాకర్ రెడ్డి అని, నేటితరం యువతరానికి అయన స్ఫూర్తి, ఆ స్ఫూర్తిని కొనసాగించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి అంగ్రభాగాన నిలిచి ముందుకెళు తుందని సాబీర్ పాషా స్పష్టం చేశారు.

## న్యాయవాదులు అందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలి : ఐ.యల్.పి.ఏ. జిల్లా కన్వీనర్ గోపి కృష్ణ..




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 23 ఆగస్టు/ అక్షరం న్యూస్ :

కొత్తగూడెం (లీగల్) బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ లో ఎన్రోల్ అయిన న్యాయవాదులు అందరికి వెంటనే హెల్త్ కార్డులు అందజేయాలని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణంలోని ఐ.యల్.పి.ఏ జిల్లా కార్యాలయం లో అడ్వకేట్ యర్రపాటి కృష్ణ అధ్యక్షతన జరిగిన క్రియాశీలక సభ్యులు సమావేశంలో గోపి కృష్ణ మాట్లాడుతూ న్యాయవాదులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న హెల్త్ కార్డులు 2019 తర్వాత ఎన్రోల్ అయిన న్యాయవాదులకు హెల్త్ కార్డులు పంపిణీ చేయడం లేదని, తద్వారా గత ఆరు సంవత్సరాలుగా కొత్తగా ఎన్రోల్ అయిన న్యాయవాదులకు హెల్త్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీస్కోని వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయలని గోపి కృష్ణ డిమాండ్ చేశారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జాతీయ స్థాయిలో న్యాయవాదుల అభివృద్ధి కోసం, అందరు న్యాయవాదులకు అన్ని రంగాల్లో సమాన హక్కులు రావడం కోసం పని చేస్తుందని తెలియ చేశారు. పూలే, అంబేద్కర్, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న ఐ.యల్.పి.ఏ లో యువ న్యాయవాదులు చేరి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని అన్ని కోర్టుల్లో ఈ వారం లో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.యల్. పి.ఏ భాధ్యులు అడ్వకేట్స్ యర్రపాటి కృష్ణ, అంబటి రమేష్, డి.సామంత్, మహమ్మద్ సాదిక్ పాషా, యస్. భానుప్రియ,మారపాక రమేష్, కాకాటి నీలివేణి, నందిని, అంకుష్ పాష, ధరావత్ రాధ కృష్ణా, బేబి షామిలి, తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి మృతి దేశానికి తీరనిలోటు

- రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీామ్ ఖురేషి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 23 ఆగస్టు/ అక్షరం న్యూస్ :

భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు, మాజీ ఎంపీ, సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీామ్ ఖురేషి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలం కలిగిన సురవరం చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తుచేసుకున్నారు.

విద్యార్థి దశ నుంచే అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని,దేశ రాజకీయాల్లో ముఖ్యంగా వామపక్ష రాజకీయాల్లో వారు క్రీయాశీలక పాత్ర పోషించారని, వారి మరణంతో దేశం ఒక గొప్ప ప్రజాస్వామిక వాదిని కోల్పోయిందని పేర్కొన్నారు. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎంపీ గా ఎన్నికైన సురవరం ప్రజా సమస్యల విషయంలో నిరంతరం ముందుండి పోరాటం చేశారన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థించారు. సురవరం కుటుంబ సభ్యులు, అభిమానులకు డాక్టర్ నయీామ్ ఖురేషి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 23 ఆగస్టు/ అక్షరం న్యూస్ : ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. శనివారం ఐడిఓసీ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలుపై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికరూపొందించుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని చెప్పారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని చెప్పారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ శ్రీమతి విద్యా చందన,డిపిఓ చంద్రమౌళి,డీఎంహెచ్ఓ విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, కొత్తగూడెం, ఆర్డీవో మధు,మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు...

# ప్రజలు పండగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

- **గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులందరూ పటిష్టమైన చర్యలు చేపట్టాలి**
- **శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
- **నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 23 ఆగస్టు /అక్షరం న్యూస్ : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.రాబోయే గణేష్ నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని సూచించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో నియమ నిబంధనలను గురించి వివరించి వాటిని పాటించేలా చేయాలని తెలిపారు.శోభాయాత్ర సమయాలలో డీజేలు పెట్టడం,టపాసులు కాల్చడం వంటివి నిషేధమని గణేష్ ఉత్సవ్ కమిటీ వారికి తెలియజేయాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా శోభాయాత్ర సమయంలో పకడ్బందీగా ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను చేయాలని తెలిపారు.అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని




సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు బతుకును బజారున పడేసిన కాంగ్రెస్ సర్కార్

- **జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి**
- **బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ వ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్నా**

కరీంనగర్/ చిగురుమామిడి /ఆగస్టు 22 (అక్షరం న్యూస్)



చిగురుమామిడి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక పనితీరుకు నిరసనగా చిగురుమామిడి బస్టాండ్ ఆవరణలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు మామిడి అంజయ్యతో కలిసి మాట్లాడుతూ ఎరువుల విషయంలో రైతులను మోసం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందూ దొందేనని రైతులకు ఎరువులు సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను గాలికి వదిలేసింది అన్నారు... రైతులు కోడి కూయకముందే ఎరువుల దుకాణం ముందు క్యూ కడుతున్నాడు ఒక్క బస్తా కోసం పడిగాపులు కాస్తున్నాడు, ఒక చోట ఆధార్ కార్డులు, ఇంకో చోట పట్టాదార్ పాస్ బుక్కులు ఎండలేదు వానలేదు తెలంగాణ లో ఏ మూలకు పోయిన ఇవే దృశ్యాలు పదేళ్లలో ఎన్నడన్నా చూసినిమా ఇంతటి దైన్యం? అసమర్థ రేవంత్ సర్కారు ముందు చూపు కరువై అన్నదాతను అరిగోసలు పెడుతుంది అని అన్నారు.అందరి కడుపు నింపే అన్నదాతను పాద రక్షల పాల్జేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పాపం ఊరికే పోదు అన్నారు. అన్నదాతను అప్పుల పాలు చేసిన ప్రభుత్వాన్ని చూసాం కానీ "చెప్పుల" పాలు చేసిన చెత్త రికార్డ్ మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు.అలాగే వ్యవసాయ మంత్రి మరియు రవాణా శాఖ మంత్రులు రైతులను హేళన చేయడం షోచనీయం వెంటనే వారి మాటలు విరమించుకుని తెలంగాణ రైతంగానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.రైతులకు సకాలంలో సరిపడా ఎరువులు అందజేయకపోతే మరో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, మాజీ వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి, ఒంటెల కిషన్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు కృష్ణమాచారి, మాజీ సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్, ముప్పిడి నర్సింహా రెడ్డి, సన్నీళ్ల వెంకటేశం,మాజీ ఎంపిటిసి మిట్టపెల్లి మల్లేశం, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ ఆగస్టు 23 అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని జంగమాయపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు శనివా రంమార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెం కట్రామిరెడ్డిఆధ్వర్యంలో నూతనసిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంగమాయపల్లి గ్రా మంలోని ఎస్ సి వాడలో రోడ్డు అధ్వాన్నం గా ఉన్న విషయాన్నీ ఎమ్మెల్యే దృష్టికి తీసు కెళ్లడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి సి ఆర్ఆర్ నిధులతో15 లక్షల నిధులను మం జూరు చేశారని తెలిపారు నిధులు మంజూ రు చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ కు గ్రా మస్తుల తరుపున ఆమె ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కృష్ణా గౌడ్ వెం కట్ రామ్ రెడ్డి మాజీ సర్పంచ్ నాగభూష ణం పౌలు రాములుపంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు

## యూరియా కోసం రైతుల పడిగాపులు... ఎదురుచూపులు

- **యూరియా కోసం అల్లాడుతున్న చిగురుమామిడి మండలం రైతులు**
- **యూరియా కోసం క్యూ లైన్ లో నిలుచున్న మాజీ జెడ్పిటిసి, జిల్లా రైతు సంఘం నాయకులు, మాజీ సర్పంచ్**





కరీంనగర్/ చిరుమామిడి/ ఆగస్టు 22 ( అక్షరం న్యూస్)

చిగురు మామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో యూరియా ఆదివారం పంపిణీ చేయనున్నారని, తెలుసుకొని రైతులు ఒకరోజు ముందే సాయంత్రం నుండి, వారి పాదరక్షలు,(చెప్పులు) ద్విచక్ర వాహనాలు, బండ రాళ్లు ఇతర వస్తువులు క్యూ లైన్ లో (వరుస క్రమంలో) పెట్టారు. పొలం నాటి 50 రోజులు అవుతున్న, పైరుకు యూరియా అందించకపోవడంతో, పైరుకు యూరియా వేయ లేకపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తా యూరియా అందితే,అదే మహాభాగ్యంగా రైతులు భావిస్తూ, రైతులు యూరియా కోసం నాన ఇబ్బందులు పడుతున్నారు. యూరియా కోసం 415 మంది రైతులు వారి పాదరక్షాలను ఒకరోజు ముందే క్యూ లైన్ లో పెట్టారు. మరియు కొంతమంది రైతులు మాజీ జెడ్పిటిసి అందే స్వామి, మాజీ సర్పంచ్ సన్నీళ్ల వెంకటేశం, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, ఎండి ఉస్మాన్ పాషా, భారీ ఎత్తున రైతులు వరుస క్రమంలో పెద్ద ఎత్తున నిలబడ్డారు. మాజీ జెడ్పిటిసి అందే స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, సన్నీల్ల వెంకటేశం మాట్లాడుతూ... రైతులకు యూరియా కొరత లేదని అధికారులు, అధికార పార్టీ నాయకులు అంటున్నారు. యూరియా పంపిణీ కేంద్ర వద్ద రైతులు భారీగా ఉంటున్నారు అని, మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకమైన చొరువ తీసుకొని,రైతులకు సరిపడా యూరియా అందించాలని కోరారు.

## గణేష్ మండపాల అనుమతుల పేరిట ఆంక్షలు తగవు

- **బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ**

చొప్పదండి/ కరీంనగర్, ఆగస్టు 23 (అక్షరం న్యూస్)



రాష్ట్ర ప్రభుత్వం వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారిపై అనుమతులు తీసుకోవాలంటూ విదిస్తున్న ఆంక్షలు సిగ్గుచేటని బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం ప్రభుత్వాలు హిందువుల ఐకమత్యంను దెబ్బతీయాలనే కుట్రతో పోలీస్ స్టేషన్లో గణేష్ మండప నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలని వారి ఖర్చుతోనే ప్రభుత్వ నిబంధనలకు సంబందించిన ఫ్లెక్సిలు ప్రదర్శించుకోవాలని విద్యుత్ అధికారుల అనుమతులు, డిజె లకు అనుమతులు తీసుకోవాలని ఇబ్బందులకు గురి చేస్తూ క్రమంగా హిందువులను వారి ఉత్సవాలు జరుపు కోకుండా దూరం చేసేవిధంగా చేయడాన్ని బిజేపి తీవ్రంగా వ్యతిరేఖిస్తుందని ఆయన అన్నారు. ఏ ఇతర వర్గాలకు వారి పండగలకు లేని ఆంక్షలు కేవలం హిందువులకే ఎందుకని హిందువుల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం హిందువులు ఐకమత్యంగా జరుపుకునే ఉత్సవాలను వారికి దూరం చేసే ప్రయత్నంలో భాగమే ఈ ఆంక్షలని, రాబోయే బిజేపి ప్రభుత్వంలో అన్ని జి.ఓ లను రద్దు చేసి స్వేచ్ఛగా హిందువులు పండుగలు జరుపుకునే రోజు దగ్గరలోనే ఉందని ఆయన గుర్తు చేశారు.

# కొత్త తరం కథలంటే నాన్నకు ఇష్టం

### తండ్రి కమల్ గురించి శృతిహాసన్

సెలబ్రిటీలు అంటే అందరికీ ఒకే అభిప్రాయం ఉంటుంది. కోట్ల రూపాయలు సంపాదిస్తారు, లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తారు, ఖరీదైన కార్లు, బంగ్లాలు కొంటారు. నిజానికి చాలా స్టార్‌లు కూడా అలానే ఉంటారు. మార్కెట్లోకి వచ్చిన కొత్త లగ్జరీ కార్లను ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తారు. కోట్ల రూపాయల విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్, బ్రాండ్‌డ్ వస్తువులు ఇవన్నీ వారి లైఫ్‌లో భాగమే. కానీ అందరికీ ఒకే ఫార్ములా ఉండదు! విశ్వనటుడు కమల్ హాసన్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని అసలు విషయం కూతు శృతి హాసన్ బయటపెట్టింది. ఆయన ఖరీదైన కార్లు కొనరు. విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్ జోలికే వెళ్లరట. ఈ విషయాన్ని ఆయన కుమార్తె శ్రుతి హాసన్ తాజాగా రివీల్ చేసింది. ఆమె చెప్పిన దానీ ప్రకారం.. 'నాన్నకి తెలిసినది ఒకటే – కొత్త కాన్సెప్ట్‌తో వచ్చే సినిమాల్లో పెట్టు–బడి పెట్టడం. టెక్నికల్ క్వాలిటీ ఉన్న కథలు అంటే ఆయనకు చాలా ఇష్టం. వాటికి అవసరమైన డబ్బు ఖర్చు చేయడంలో ఆయన ఎప్పుడూ వెనుకడుగు వేయరు. ఎందుకంటే నాన్నకు డబ్బు శాశ్వతం కాదన్న



నమ్మకం ఉంది. సినిమాల ద్వారా సంపాదించిన దానికంటే పోగొట్టు–కున్నదే ఎక్కువ. కానీ ఇంట్లో చాలా సింపుల్ లైఫ్÷–టసైల్ ఇష్టపడతారు. ఖరీదైన వస్తువుల పై ఆయనకు అసలు ఆసక్తి ఉండదు. విల్లాలు, భూములు, ఫారిన్ ప్రాపర్టీస్ ఏవీ ఆకర్షణీయంగా అనిపించవు. బదులుగా, –టె–క్నాలజీకి సంబంధించిన కొత్త విషయాలు తెలుసుకోవడంలో ఎక్కువ ఆసక్తి చూపుతారు. అలాగే కొత్త ఐడియాస్, సబ్జెక్ట్స్ ఉన్న డైరెక్టర్స్‌ను ప్రోత్సహించడం ఆయనకు ప్యాషన్' అని శ్రుతి హాసన్ తెలిపింది. అంటే ఇండస్ట్రీలో చాలా మంది స్టార్‌లు సంపాదనతో పాటు– స్థిరాస్తులు కూడబెట్టుకుంటుంటే, కమల్ మాత్రం సినిమాల మీద ప్యాషన్ కోసం సంపాదన అంతా ఖర్చు చేసే వ్యక్తి అని చెప్పవచ్చు.

## సమాజంలో చాలా సమస్యలున్నాయి.. వాటిపై దృష్టి పెట్టండి..

సమాజం, సినిమా ఇండస్ట్రీలో నెలకొన్న సమస్యలపై తరచూ స్పందిస్తుంటారు నటి స్వరా భాస్కర్ . తాజాగా ఆమె మరోసారి వార్తల్లో నిలిచారు. ఎంపీ డింపుల్ యాదవ్‌పై క్రష్ ఉందని ఓ ఇంటర్వ్యూలో ఆమె చెప్పిన సమాధానం నెట్టింట వైరల్ అవుతుంది. సంబంధిత వీడియో క్లిప్ కొన్ని రోజులుగా ఇంటర్‌నెట్‌లో చక్కర్లు కొడుతోంది. సమాజంలో మంచి పేరున్న వ్యక్తి గురించి అలా ఎలా మాట్లాడతారంటూ స్వరా భాస్కర్‌పై విమర్శలొచ్చాయి. దీనిపై తాజాగా నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్వరా భాస్కర్ మాట్లాడుతూ ఓట్ల చోరీ లాంటి పెద్ద సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటి గురించి మాట్లాడితే సొసైటీకి ఎంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. దేశంలో నెలకొన్న సమస్యలపై దృష్టిపెట్టాలని ట్రోలర్స్‌కు కౌంటర్ ఇచ్చారు. ఈ మధ్యనే ఇచ్చిన ఇంటర్వ్యూలో స్వతహాగా మనుషులంతా బైసెక్సువల్స్ అని పేర్కొంది. దానిపై కూడా విమర్శలు వచ్చాయి.

'గత ఇంటర్వ్యూలో బైసెక్సువల్ గురించి నా అభిప్రాయం చెప్పా. అది అంతగా ఎందుకు వైరల్ అయిందో అర్థం కాలేదు. నేను తప్పుగా ఏం మాట్లాడలేదు. అయినా నా ఆలోచన చెప్పా తప్ప ప్రాక్టికల్‌గా అవుతుందని కాదు కదా. నాకు పెళ్లి అయింది. ఓ పాప కూడా ఉంది. ఇక డింపుల్ విషయానికొస్తే.. ఆమె అందంగా ఉంటుంది. చాలా మందికి స్ఫూర్తి. ఆమె రాజకీయ నాయకుడి (యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ భార్య) సతీమణి. ఆమె కూడా రాజకీయాల్లో ఉంది. డింపుల్‌ను నేనెప్పుడూ ఆరాధిస్తుంటా. ఆ కోణంలోనే నేను మాట్లాడాను' అని అన్నారు. ఈ కాంట్రవర్సీ గురించి డింపుల్‌తో మాట్లాడారా? అని ప్రశ్నించగా లేదని డింపుల్ సమాధానమిచ్చారు. 'ఇదంత పెద్ద విషయం కాదు. డింపుల్, ఆమె కుటుంబసభ్యులు పరిణతి కలిగిన వారు. అర్థం చేసుకుంటారని నా నమ్మకం' అని అన్నారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించా



తల్లి డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర కామెంట్స్

ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ పై నటి శ్రీలీల తల్లి, డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించేందుకు ఎన్టీఆర్ స్ఫూర్తి అని తెలిపారు. జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్‌షోలో శ్రీలీల, స్వర్ణలత పాల్గొన్నారు. బాల్యంలో ఎన్టీఆర్ కూచిపూడి నృత్య ప్రదర్శనకు సంబంధించిన ఫొటోని డిస్‌ప్లే చేయగా.. స్వర్ణలత నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు.

నాకు అమ్మాయి పుడితే డ్యాన్స్ నేర్పించాలని నిర్ణయించుకున్న క్షణాల్ని గుర్తుచేసే ఫొటో ఇది అని తెలిపారు. అప్పుడు ఎన్టీఆర్‌తో మీరు మాట్లాడారా? అని అడగ్గా.. 1997లో లాస్‌ఏంజెలెస్‌లో జరిగిన 'తానా' సభల్లో మాట్లాడా. అనుకున్నట్టే శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించానని స్వర్ణలత తెలిపారు. తాను తెలుగు, కన్నడ, హిందీ, ఇంగ్లిష్‌లో మాట్లాడగలనని, కొత్త భాష నేర్చుకోవడం ఎప్పుడూ ఆసక్తే అని శ్రీలీల ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 'కెరీర్‌లో దూసుకెళుతున్నావ్. వేరే హీరోయిన్ల అవకాశాలు కూడా తీసుకుంటు–న్నావ్' అని జగపతి బాబు సరదాగా అన్నారు. ఈ ఎపిసోడ్ ఓటీటీ– 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది. తొలి ఎపిసోడ్‌లో ప్రముఖ నటు–డు నాగార్జున సందడి చేసిన సంగతి తెలిసిందే.

ఇటీ–వల 'జూనియర్' మూవీతో ప్రేక్షకులను పలకరించిన శ్రీలీల.. 'మాస్ జాతర', 'పరాశక్తి' 'ఉస్తాద్ భగత్‌సింగ్' తదితర చిత్రాల్లో నటిస్తున్నారు. ఎన్టీఆర్ కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందిన సంగతి తెలిసిందే. 12 ఏళ్ల సాధనలో వందకిపైగా ప్రదర్శనలిచ్చారు.



## కొత్త ఫార్మాట్‌లో ప్రొ కబడ్డీ

### గోల్డెన్ రైడ్ ద్వారా తేలనున్న ఫలితం

ప్రొ కబడ్డీ లీగ్ 12వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. ఆగస్ట్ 29న విశాఖపట్నం వేదికగా కబడ్డీ కూత మొదలవ్వనుంది. అయితే ఈసారి ప్రొ కబడ్డీ సరికొత్తగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేక్షకులను మరింత అలరించేలా లీగ్ ఫార్మాట్‌లో నిర్వాహకులు మార్పులు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు, మార్చిన నిబంధనలను ప్రొకబడ్డీ శుక్రవారం వెల్లడించింది. కొత్త రూల్స్ ప్రకారం.. ఇక నుంచి ప్రొకబడ్డీ లీగ్‌లో టై అనే మాటే వినబడదు. క్రికెట్‌లో సూపర్ ఓవర్ తరహాలో కబడ్డీలో గోల్డెన్ రైడ్ ద్వారా ఫలితం రాబట్టనున్నారు. గతంలోనూ ఈ రూల్‌ను ప్లే ఆఫ్స్ అమలు చేశారు. కానీ ఈ సారి లీగ్ దశ నుంచే గోల్డెన్ రైడ్ ద్వారా ఫలితం తేల్చనున్నారు. మ్యాచ్ టై అయితే గోల్డెన్ రైడ్ రూల్ అమల్లోకి వస్తుంది. ఫలితం తేల్చేందుకు ప్రతీ జట్టుకు ఐదు రైడ్ అవకాశాలను ఇస్తారు. అత్యధిక పాయింట్స్ సాధించిన జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఐదు రైడ్స్ ముగిసినా స్కోర్లు సమమైతే మళ్లీ గోల్డెన్ రైడ్ రూల్ అమలు చేస్తారు. ఇందులో ఇరు జట్లకు చెరో రైడ్ ఇస్తారు. ఏ జట్టు అయితే ముందు పాయింట్ సాధిస్తుందో ఆ జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఒక జట్టు మొదటి రైడ్‌లో పాయింట్ సాధిస్తే, ఆ జట్టే విజేత అవుతుంది. రెండో జట్టుకు రైడ్ అవకాశం ఇవ్వరు. మొదటి రైడ్‌లో పాయింట్లు రాని పక్షంలోనే.. రెండో జట్టుకు రైడ్ అవకాశం వస్తుంది. ఈ రైడ్స్‌లో కూడా ఫలితం తేలకపోతే, విజేతను టాస్ ద్వారా నిర్ణయిస్తారు. మ్యాచ్‌లో గెలిచిన జట్టుకు రెండు పాయింట్స్ లభిస్తాయి. ఈ సారి ప్లే ఆఫ్స్ సమరం భిన్నంగా ఉండనుంది. గతంలో నాలుగు జట్లు మాత్రమే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించేవి. కానీ ఈసారి 8 జట్లు ప్లే ఆఫ్స్ చేరనున్నాయి. మొత్తం 12 జట్లతో లీగ్ దశ ముగిసిన తర్వాత టాప్–8లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్ చేరుతాయి. తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా క్వాలిఫయర్–1 ఆడుతాయి. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్ చేరుతుంది. ఓడిన జట్టుకు క్వాలిఫయర్–2 రూపంలో మరో అవకాశం లభిస్తోంది. ఐదు, 8వ స్థానం సాధించిన జట్ల మధ్య, 6వ, 7వ స్థానంలో నిలిచి నిలిచిన జట్ల మధ్య ప్లే ఇన్ మ్యాచ్‌లు ఆడిస్తారు. ఈ రెండు మ్యాచ్‌ల్లో విజేతలు ఎలిమినేటర్–1 ఆడుతాయి. ఎలిమినేటర్ 1 విజేత ఎలిమినేటర్–2 అర్హత సాధిస్తాయి. 3, 4 స్థానాల్లో నిలిచిన జట్లు మినీ క్వాలిఫయర్‌లో ఆడుతాయి. విజేత ఎలిమినేటర్‌కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టు ఎలిమినేటర్ –2 ఆడుతుంది. ఎలిమినేటర్–2 విజేత ఎలిమినేటర్ 3కి వస్తుంది. ఎలిమినేటర్ 3 విజేత క్వాలిఫయర్–2 ఆడుతుంది. క్వాలిఫయర్–2 విజేత ఫైనల్‌కు చేరుతుంది. విశాఖ పట్నం, జైపూర్, చెన్నై, ఢిల్లీ వేదికగా నాలుగు దశల్లో ఈ టోర్నీ జరగనుంది.


## రామాయణం అందరికీ నచ్చి తీరుతుంది

- నచ్చలేదంటే నిర్మాణ లోపంగా భావిస్తాం
- నిర్మాత నమిత్ మల్హోత్రా ఆసక్తికర కామెంట్




బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌లలో 'రామాయణ' (దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్నది. ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటుడు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, –కైకేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమా విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రా. రామాయణ చిత్రం కేవలం భారతీయ ప్రేక్షకులనే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా నిర్మిస్తున్నామని నిర్మాత నమిత్ మల్హోత్రా అన్నారు. హాలీవుడ్ నుంచి వచ్చిన గ్లాడియేటర్, అవతార్ సినిమాల మాదిరిగానే ఈ చిత్రం కూడా భారీ స్థాయిలో ఉండబోతుందని తెలిపాడు. అయితే ఈ సినిమా ఎంత భారీగా తెరకెక్కించిన కూడా హాలీవుడ్ ప్రేక్షకులకు నచ్చకుంటే ముమ్మాటికి అది మేకర్స్ తప్పేనని నమిత్ మల్హోత్ర తెలిపాడు. అప్పుడు ఈ సినిమా ఇంకా బాగా చేసి ఉండాల్సింది అనుకుంటానని నమిత్ తెలిపాడు.

## హనుమాన్ హీరోకు పెద్ద సమస్యే వచ్చి పడిందే




కుర్ర హీరో తేజ సజ్జా కు రిలీజ్ కష్టాలు మొదలయ్యాయి. హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా లెవెల్లో గుర్తింపు తెచ్చుకున్న తేజ.. తరువాత మిరాయ్ సినిమాను మొదలుపెట్టాడు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ సినిమాలో తేజ సరసన రితికా నాయక్ నటిస్తుండగా.. మంచు మనోజ్ విలన్ గా నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అన్ని కుదిరితే ఈపాటికే మిరాయ్ రిలీజ్ అయ్యి ఉండాలి. కానీ, వాయిదాలు పడుతూ సెప్టెంబర్ 5 న రిలీజ్ కు సిద్ధమైంది. అందుకు తగ్గట్లుగానే తేజ సజ్జా ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టాడు. కానీ, అందుతున్న సమాచారం ప్రకారం మిరాయ్ మరోసారి వాయిదా పడిందని తెలుస్తోంది. దానికి కారణం.. మిరాయ్ ఎక్కువ విఎఫ్ఎక్స్ వర్క్ ఉన్న సినిమా కావడంతో ఆ వర్క్ ఇంకా అవ్వకపోవడంతో వాయిదా వేసినట్లు తెలుస్తోంది.

అన్ని అనూకూలంగా జరిగి ఉంటే ఈ పాటికే ఆ వర్క్ పూర్తయ్యి ఉండేది. కానీ, ఈ మధ్య సమ్మె జరగడంతో ఆలస్యం అయ్యిందని సమాచారం. ఓటీటీ సినిమాలు ఇక చేసేదిలేక మిరాయ్ రెండు వారాలు వెనక్కి వెళ్లినట్లు టాక్. అయితే రెండు వారాలు అంటే.. సెప్టెంబర్ 12 న వస్తుంది అని అంటున్నారు. అదే రోజున తెలుగులో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటించిన కిష్కింధపురి రిలీజ్ కు రెడీ అవుతోంది. డబ్బింగ్ సినిమాగా కాంత వస్తుంది. ఈ రెండిటితో మిరాయ్ పోటీకి సిద్ధమవుతుంది. మిరాయ్ తో కిష్కింధపురి అంత పోటీ కాదు అని చెప్పలేం. కానీ, అదేమో హర్రర్.. ఇదేమో సూపర్ హీరో.. రెండు డిఫరెంట్ జానర్స్ అయినా కథ ఏంటి.. ? ప్రేక్షకులను మెప్పించగలదా అనేది చూడాలి. ఇక ఈ డేట్ కాకపోతే మిరాయ్ వెనక్కి వెళ్ళలేదు. సెప్టెంబర్ 25 న %వా+% వస్తుంది. దాంతో పోటీ అంటే తేజ కాదు పీపుల్ మీడియానే ముందుకు రాదు. ఇది కాకుండా వెనక్కి వెళ్ళాలి అంటే అక్టోబర్ చూసుకోవాలి. ఇలా హనుమాన్ హీరోకు రిలీజ్ కష్టాలు ఎదురయ్యాయి. మరి ఇవన్నీ దాటుకొని మిరాయ్ వచ్చేది ఎప్పుడు అనేది తెలియాలంటే మేకర్స్ అధికారికంగా ప్రకటించే వరకు ఆగాల్సిందే.

# కాంతారా ప్రీక్వెల్ ద్వారా వందకోట్లపై దృష్టి



కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చిన 'కాంతార' సినిమా పాన్-ఇండియా స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. నటుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రం కేవలం కన్నడలోనే కాకుండా, తెలుగు స్టేట్స్‌లో కూడా భారీ విజయం సాధించింది. ఇప్పుడు ఆ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, మేకర్స్ ప్రీక్వెల్‌ని తో రాబోతున్నారు. ఈ ప్రీక్వెల్ అక్టోబర్ మొదటి వారంలో విడుదల కానుంది. అయితే అసలు హాట్ టాపిక్ ఏమిటంటే.. ఈ సినిమా కోసం మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో భారీ బిజినెస్‌ని ఆశిస్తున్నారట. ఏకంగా 100 కోట్ల మేర డీల్ గా మేకర్స్ క్విట్ చేస్తున్నారట. ఇది మాత్రం ఒక షాకింగ్ మొత్తం అని చెప్పాలి. పార్ట్ 1 ఎంత పెద్ద హిట్ అయినప్పటికీ దానికి ప్రీక్వెల్ కూడా అదే రేంజ్ లో హిట్ అవుతుంది అని చెప్పడానికి లేదు. ఇప్పుడు వరకు పాన్ ఇండియా ఆడియెన్స్‌ని ఎ÷-జగ్రైట్ చేసే సాలిడ్ కంటెంట్, -ట్రైలర్, ప్రోమోస్ కూడా రాలేదు. అయినప్పటికీ, మేకర్స్ భారీ బిజినెస్ ఆశిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా సినిమాలు బిజినెస్ విషయంలో అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'కాంతార ప్రీక్వెల్' కోసం ఇంత భారీ మొత్తం పెట్టడానికి డిస్ట్రిబ్యూటర్లు ముందుకు వస్తారా అన్నదే పెద్ద ప్రశ్న. మరి ఈ రూ.100 కోట్ల డీల్ నిజంగా జరుగుతుందా? లేక ఇది కేవలం మార్కెటింగ్ హైప్ మాత్రమేనా? అన్నది చూడాలి.




## కింగ్డమ్ నుంచి అన్నా ...పాట విడుదల




విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం కింగ్డమ్. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించగా.. సత్యదేవ్ కీలక పాత్రలో నటించాడు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ సినిమా నుంచి ఎమోషనల్ సాంగ్ అన్నా అంటేనే పాట ఫుల్ వీడియోను విడుదల చేశారు. అన్నా అంటేనే.. ఉన్నానంటూనే అంటూ తన సోదరుడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఎమోషనల్‌గా సాగింది ఈ పాట. ఈ పాటను కృష్ణకాంత్ రచించగా, అనిరుధ్ స్వరపరిచి స్వయంగా ఆలపించారు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ, సత్యదేవ్ అన్నదమ్ములుగా నటించారు. ఆ ఇద్దరి నేపథ్యంలో సాగే పాటే ఇది.

# గిల్ రాకతో మరింత బలపడిన భారత్




టీమ్ ఇండియా టీ20 ఫార్మాట్‌లో ఇప్పటికే చాలా బలంగా ఉంది. భారత్ 2024లో జరిగిన టీ20 ప్రపంచ కప్ ను కూడా గెలుచుకుంది. కానీ అప్పుడు భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఈ ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించారు. ఆ తర్వాత టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వచ్చాడు. యువ భారత జట్టు సిద్ధమైంది. అప్పటి నుంచి భారత్ టీ20లలో మెరుగ్గా రాణిస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. భారత జట్టులో ఒకరితో ఒకరు పోటీ పడే ఆటగాళ్లు ఉన్నారు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో ఈ జట్టు ఇప్పటికే చాలా బలంగా ఉంది, కానీ ఇప్పుడు శుభ్‌మన్ గిల్ జట్టులోకి రావడంతో ఆసియా కప్‌లో పెద్ద రచ్చ జరగవచ్చు. గిల్ భారత బ్యాటింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేశాడు. భారత ప్లేయింగ్ ఎలెవన్ ఓపెనింగ్‌లో అభిషేక్ శర్మతోపాటు శుభ్‌మన్ గిల్ కూడా రావచ్చు. ఆ తర్వాత మూడో నంబర్‌లో తిలక్ వర్మ జట్టుకు మంచి స్కోర్ అందించవచ్చు. మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా పరుగులు వేగవంతం చేసే బ్యాట్స్‌మెన్‌గా ఉంటారు. ఆ తర్వాత రింకు సింగ్, జితేశ్ శర్మ,అక్షర్ పటేల్ పవర్ హిట్టర్‌లుగా కనిపించవచ్చు. ఈ బ్యాటింగ్ లైనప్‌తో భారత్ 8వ నంబర్ వరకు దూకుడుగా బ్యాటింగ్ చేయగలదు. ఆసియా కప్‌లో 20 ఓవర్ల ఆటలో భారత్ మొదటి నుంచీ దూకుడుగా బ్యాటింగ్ చేయవచ్చు.శుభ్‌మన్ గిల్ రాకతో భారత టీ20 జట్టు మరింత దూకుడుగా మారింది. గిల్ ఇటీవల ఇంగ్లండ్‌లో జరిగిన ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా 5 మ్యాచ్‌ల్లో 750కి పైగా పరుగులు చేశాడు. అదే సమయంలో, గతంలో %ఖూా% 2025లో గిల్ 15 ఇన్నింగ్స్‌లలో 650 పరుగులు చేశాడు. గిల్ బ్యాటింగ్ గణాంకాలు అతనిలో పరుగుల ఆకలిని చూపిస్తున్నాయి. గిల్ ఆసియా కప్‌లో కూడా రాణిస్తే, అప్పుడు ఈ ఆటగాడిని జట్టులో చేర్చుకోవడం భారత్‌కు చాలా లాభదాయకంగా ఉంటుంది.

## ఫ్యాన్ పేజ్‌లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఇష్టపడ్డా

**భారత క్రికెటర్ రింకు సింగ్**

భారత క్రికెటర్ రింకు సింగ్ ఇటీవల లోక్?సభ ఎంపీ ప్రియా సరోజ్?తో ఎంగేజ్మెంట్ చేసుకున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి?లో వీళ్ల పెళ్లి ఉండనుంది. అయితే రింకునేమో మైదానంలో సిక్స్?లు బాదుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. మరోవైపు అతడి కాబోయే భార్య ప్రియా ప్రజల కోసం రాజకీయల్లోకి వచ్చి ఎంపీ అయ్యింది. 2022 ఐపీఎల్?లో మ్యాచ్ సందర్భంగా ప్రియను తొలిసారి చూసినట్లు రింకూ తెలిపారు. మ్యాచ్ కోసం ప్రియ ముంబయికి వచ్చినప్పుడు ఓ ఫ్యాన్ పేజ్?లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఆమెను ఇష్టపడినట్లు తెలిపాడు. అలా తనకు ఆమెపై ప్రేమ మొదలైందని వెల్లడించాడు. చూడగానే ఆమెనే తనకు సరైన భాగస్వామి అనిపించిందని, కానీ ఆ విషయం చెప్పడానికి ధైర్యం సరిపోలేదని అన్నాడు. కొన్ని రోజుల తర్వాత తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోలను ప్రియ లైక్ చేసినట్లు గుర్తించాడట. అప్పుడు ప్రియకు మెసేజ్ చేసినట్లు చెప్పాడు.ఇక అప్పటి నుంచి ఆమెతో రోజూ మాట్లాడేవాడని అన్నాడు. ఇరువురు ఫోన్లో ప్రతిరోజు మాట్లాడుకునేవాళ్లట. అలా కొంత కాలం తర్వాత పెళ్లి చేసుకోవాలనే ఆలోచనకు వచ్చినట్లు పేర్కొన్నాడు. అనంతరం ప్రియ ఎంపీ అయ్యారు. ఆమె ఎంపీ అయ్యాక కూడా తమ మధ్య ఉన్న ప్రేమలో మాత్రం మార్పు రాలేదని రింకూ తెలిపాడు.అయితే ఎంపీగా ఆమె ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం పని చేయడం, పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడం, మరోవైపు తాను కూడా వరుస క్రికెట్ మ్యాచ్?లతో బిజీగా ఉండడం వల్ల ఇద్దరికీ సరదాగా మాట్లాడుకోడానికి సమయం దొరికేది కాదని అన్నాడు. అందుకే రాత్రి వేళల్లోనే కాసేపు మాట్లాడుకుంటామని పేర్కొన్నాడు. అలాగే కెరీర్ పరంగా అవసరమైన సమయంలో సలహాలు, సూచనలు ఇచ్చిపుచ్చుకుంటామని రింకూ అన్నాడు.

# శుభ్‌మన్ గిల్‌కు వైరల్ ఫీవర్

**దులీప్ ట్రోఫీకి దూరం**

**ఆసియా కప్‌కు కూడా డౌటే..?**

2025 ఆసియా కప్ ముంగిట టీమ్‌ఇండియా అభిమానులకు ఆందోళన కలిగించే వార్త. ఇటీవల ఇంగ్లాండ్?తో టెస్టు సిరీస్?లో దుమ్ముదులిపిన యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్? అనారోగ్యం బారిన పడినట్లు తెలుస్తోంది. దీంతో గిల్ ఐదు రోజుల్లో ప్రారంభం కానున్న దులీప్ ట్రోఫీకి దూరం కానున్నాడని వార్తలు వస్తున్నాయి. దీంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు.తాజాగా గిల్ వైరల్ ఫీవర్ బారిన పడ్డాడట. ప్రస్తుతం అతడు ఛండీగఢ్?లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అతడి బ్లడ్ శాంపిల్స్ టెస్టు కోసం పంపారట. రిపోర్ట్ కూడా ఇప్పటికే బీసీసీఐ వద్దకు చేరినట్లు సమాచారం. దీంతో అతడికి దులీప్ ట్రోఫీ నుంచి మినహాయింపు ఇచ్చినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఈ టోర్నీలో గిల్ నార్త్ జోన్ జట్టుకు కెప్టెన్?గా వ్యవహరించాల్సి ఉంది. అయితే గిల్ గైర్హాజరీ వల్ల ఇప్పుడు జట్టును వైస్ కెప్టెన్?గా ఉన్న అంకిత్ కుమార్ సారథిగా వ్యవహరించే ఛాన్స్ ఉంది. అలాగే గిల్ స్థానంలో శుభమ్ రోహిల్లా జట్టులో ఆడనున్నాడు.మరోవైపు, ఆసియా కప్ కోసం బీసీసీఐ ఇప్పటికే టీమ్‌ఇండియా జట్టును ప్రకటించింది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 09న టోర్నీ ప్రారంభం కానుంది. ఈ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్?కాగా, గిల్?ను సెలక్షన్ టీమ్ వైస్ కెప్టెన్?గా నియమించింది. ఈ టోర్నీ కోసం టీమ్‌ఇండియా వచ్చే నెల తొలి వారంలోనే దుబాయ్?కు వెళ్లనుంది. అక్కడ 5న తేదీన తొలి ట్రైనింగ్ సెషన్ జరగనుంది. అప్పటిలోగా గిల్ పూర్తిగా కోలుకుంటే ఎలాంటి సమస్య లేకుండా ట్రైనింగ్?లో పాల్గొంటాడు. అయితే ప్రస్తుతం దులీప్ ట్రోఫీ ఆడడం లేదు. ఆసియా కప్?కు ఇంకో రెండు వారాల సమయం ఉంది. గిల్ ప్రస్తుతం వైరల్ ఫీవరే కాబట్టి, ఈ గ్యాప్?లో కోలుకునే ఛాన్స్ ఉంది. అందుకే ఆసియా కప్‌కు గిల్? దూరం అయ్యే అవకాశాలు చాలా తక్కువ. ఏం జరుగుతుందో చూడాలి మరి!గిల్?తోపాటు మరో ఇద్దరు స్టార్ ప్లేయర్లు కూడా దులిప్ ట్రోఫీ నుంచి తప్పుకునే ఛాన్స్ ఉంది. పేస్ బౌలర్లు అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా ఈ ఇద్దరు కూడా ఆసియా కప్ టోర్నమెంట్?కు ఎంపికయ్యారు. దీంతో ఈ ఇద్దరూ దులీప్ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్?లకు మాత్రమే అందుబాటులో ఉంటారు. ఆ తర్వాత ఆసియా కప్ కోసం దుబాయ్ వెళ్లిపోతారు.

ఆసియా కప్‌కు భారత్ జట్టు


సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి , కుల్దీప్ యాదవ్,

## చైనీస్, జపానీస్, థాయ్ ఫుడ్ అలవాటు చేసింది సచినే

**భారత మాజీ ఓపెనింగ్ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్**

భారత క్రికెట్‌లో కొందరు ఆటగాళ్లు మైదానంలోనే కాదు, బయట కూడా గొప్ప ప్రభావం చూపించారు. ఒక తరానికి స్ఫూర్తి నింపిన వారిలో కొందరు స్టార్ ప్లేయర్స్ అగ్రస్థానం దక్కించుకున్నారు. లెజండరీ ప్లేయర్స్ ఆట చూసి బ్యాట్ పట్టినవారు ఎంతమందో. ఇక వీరేంద్ర సెహ్వాగ్ కూడా అలానే వచ్చారట. ఇక ఇటీవల అతను ఓ ఇంటర్వ్యూలో చెప్పిన ఓ విషయమైతే ఇప్పుడు ఫ్యాన్స్‌లో చర్చనీయాంశమైంది. కొన్ని విషయాలు ఒక స్టార్ క్రికెటర్ చెప్పకపోతే తెలిసేది కాదని అన్నాడు. వీరేంద్ర సెహ్వాగ్‌కి భారత క్రికెట్‌లో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఓపెనింగ్ బ్యాటర్?గా అతని రాక, అటాక్ స్టైల్‌తో మ్యాచ్ ఫ్లో ను మార్చేశాడు. 1999లో టీమ్‌ఇండియా తరపున వన్డే డెబ్యూ చేసిన సెహ్వాగ్ 2001లో టెస్ట్ క్రికెట్‌లోనూ అరంగేట్రం చేశారు. చాలా తక్కువ సమయంలోనే అత్యుత్తమ ఓపెనర్ అని పిలిపించుకునే స్థాయికి చేరుకున్నాడు. సెహ్వాగ్‌కి ప్రత్యేకత ఏమిటంటే తొలి బంతి నుంచే బౌలర్లపై దాడి చేయడం. టెస్ట్‌ల్లో కూడా అదే స్టైల్‌ను కొనసాగించి, మూడు ట్రిపుల్ సెంచరీలు సాధించిన రేర్ అచీవ్‌మెంట్ ఆయనకే దక్కింది. 2008లో చెన్నైలో దక్షిణాఫ్రికా జట్టుపై చేసిన 319 పరుగులు ఇప్పటికీ అభిమానులకి గుర్తుంటాయి. వన్డేల్లో రికార్డులు మరింత ప్రత్యేకం. 2011లో ఇండోర్‌లో వెస్టిండీస్‌పై 219 పరుగులు చేసి, వన్డే క్రికెట్‌లో డబుల్ సెంచరీ చేసిన రెండో ఆటగాడిగా నిలిచాడు. ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్‌కి కెప్టెన్‌గా వ్యవహరించి, తన అగ్రెసివ్ శైలి చూపించాడు. 2015లో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించే వరకు సెహ్వాగ్ భారత్ తరపున 104 టెస్టులు, 251 వన్డేలు ఆడాడు. మొత్తం మీద సెహ్వాగ్ ఆట శైలి కొత్త తరానికి స్ఫూర్తిగా మారింది. "ఫియర్‌లెస్ బ్యాటర్" అంటే ముందుగా గుర్తుకొచ్చే పేరు సెహ్వాగ్‌దే. సెహ్వాగ్ ఎప్పుడూ సచిన్‌ను తన రోల్ మోడల్‌గా భావించేవారు. మైదానంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా ఆయన వద్ద నుంచి ఎన్నో నేర్చుకున్నానని చెబుతాడు. "సచిన్ దేవుడి లాంటి వ్యక్తి. నేను క్రికెట్ ఆడటానికి కారణం ఆయనే. 2001 నుంచి 2005 వరకూ ఆయన వెనకడుగు వెయ్యకపోతే నేనూ అడుగు వెయ్యలేదు. ఆయన చెప్పినట్టే నడిచాను.

## ప్రాక్టీస్ ప్రారంభించిన విరాట్ కోహ్లీ



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రాక్టీస్ ప్రారంభించాడు. టీ20, టెస్ట్ ఫార్మాట్‌లకు వీడ్కోలు పలికిన కోహ్లీ.. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలోనే భారత జట్టు తరఫున వన్డేల్లో పునరాగమనం చేసేందుకు కోహ్లీ కసరత్తు చేస్తున్నాడు. ఆస్ట్రేలియాతో మూడువన్డేల సిరీస్‌తో కోహ్లీ రీఎంట్రీ ఇవ్వనున్నాడు. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా వేదికగా ఈ సిరీస్ జరగనుంది. ఐపీఎల్ 2025 సీజన్ తర్వాత ఆటకు దూరంగా ఉన్న విరాట్ కోహ్లీ.. మళ్లీ ఆటపై పట్టు పెంచుకునేందుకు ముందుగానే సన్నాహకాలు ప్రారంభించాడు. లార్డ్స్ వేదికగా ఇండోర్ నెట్స్‌లో రెండు గంటలపాటు బ్యాటింగ్ సాధన చేశాడు. స్పిన్, ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. కోహ్లీతో పాటు రోహిత్ శర్మ కూడా వన్డేల్లోనే కొనసాగుతున్నాడు. 2027 వన్డే ప్రపంచకప్ వరకు వీరిద్దరూ టీమ్‌లో కొనసాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే దీనిపై ప్రస్తుతానికి అనిశ్చితి నెలకొంది. వారి వయసు రీత్యా వన్డే ప్రపంచకప్ ఆడటం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటిస్తారనే ప్రచారం కూడా మొదలైంది. అయితే ఈ వాదనను తాజాగా బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా ఖండించాడు. ఓ ఇంటర్వ్యూలో రాజీవ్ శుక్లా మాట్లాడుతూ.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఇంకా వన్డే క్రికెట్ ఆడుతున్నారని, కాబట్టి వారి వీడ్కోలు గురించి ఇప్పుడే ఆలోచించాల్సిన అవసరం లేదని తెలిపారు. "వారు ఇంకా రిటైర్మెంట్ తీసుకోలేదు కదా? రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ వన్డేలు ఆడుతున్నారు. వారు రిటైర్ కానప్పుడు మీరు వారి వీడ్కోలు గురించి ఎందుకు చింతిస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు చాలా ఫిట్‌గా ఉన్నారని, మంచిగా రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609